# శుభోదయం!

WWW.SUBHODAYAMDAILY.COM

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

అమరావతి/హైదరాబాద్ , సంపుటి : 01, సంచిక : 195, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) బుధవారం - 25 - సెప్టెంబర్ - 2024


## పని ఒత్తిడితో పాటు ఒత్తిడి నిర్వహణ బోధన జరగాలి

పని ఒత్తిడిపై నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలు... మండిపడిన కాంగ్రెస్

కార్పోరేట్లకు ఇబ్బంది వచ్చినప్పుడే ఆర్థికమంత్రి పట్టించుకుంటారని కాంగ్రెస్ విమర్శ



2

## చందమామపై బయటపడ్డ భారీ బిలం.. ప్రగ్యాన్ రోవర్ పరిశోధనలో గుర్తింపు

ఏకంగా 160 కిలోమీటర్ల వెడల్పు ఉందంటున్న సైంటిస్టులు

చంద్రయాన్ 3 దిగిన చోటుకు దగ్గర్లో గుర్తించినట్లు వెల్లడి

అహ్మదాబాద్ కు చెందిన సైన్స్ డైరెక్ట్ మేగజైన్ లో ప్రచురణ



2

## బిజెపి, ఆరెస్సెస్ విద్వేషాన్ని వ్యాప్తి చేస్తున్నాయి

జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలో సెప్టెంబర్ 25న రెండోదశ అసెంబ్లీ ఎన్నికలు

పహాలీ, గుజ్జర్ వర్గాల మధ్య చిచ్చు పెట్టేందుకు బిజెపి ప్రయత్నించింది



2

## గూగుల్ టు ఎన్విడియా..

15 టాప్ టెక్ సీఈవోలతో ప్రధాని మోదీ రౌండ్ టేబుల్ సమావేశం



ఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమెరికా పర్యటన కొనసాగుతోంది. మూడు రోజుల పర్యటన నిమిత్తం అమెరికా వెళ్లిన ప్రధాని.. క్వాడ్ దేశాల సదస్సులో పాల్గొన్నారు. ఆ తర్వాత న్యూయార్క్‌లో జరిగిన ప్రవాస భారతీయులతో ప్రత్యేక కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. తాజాగా టెక్ కంపెనీల సీఈవోలతో ప్రధాని రౌండ్ టేబుల్ సమావేశంలోపాల్గొన్నారు. మసాచుసెట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్.. న్యూయార్క్‌లోని ఓ హోటల్‌లో ఈ సమావేశాన్ని నిర్వహించింది. గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్, అడోబ్ సీఈవో శంతను నారాయణ్, ఎన్విడియా సీఈవో జెన్‌సెన్ హాంగ్ సహా 15 టాప్ టెక్ సీఈవోలు ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి సంబంధించిన ఫొటోను మోదీ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. సీఈవోలతో ఫలప్రదమైన చర్చలు జరిగాయని, టెక్నాలజీ, ఇన్నోవేషన్ తదితర అంశాల గురించి చర్చించినట్లు తెలిపారు. సాంకేతికత, ఆవిష్కరణలు సహా పలు అంశాలపై చర్చలు జరిపామన్నారు. ఆయా రంగాల్లో భారత్ సాధించిన ప్రగతి గురించి మాట్లాడినట్లు చెప్పారు. మేడ్ బై ఇండియా గురించి ప్రత్యేకంగా ప్రస్తావించినట్లు వెల్లడించారు.

# తిరుమల కల్తీ లడ్డూపై సిట్ కు ఆదేశించిన ప్రభుత్వం?

- సిట్ ఏర్పాటు చేస్తామని ఇప్పటికే ప్రకటించిన చంద్రబాబు
- సిట్ కు సంబంధించి జీవో విడుదలయ్యే అవకాశం



తిరుపతి: తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం దేశ వ్యాప్తంగా కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. లడ్డూ కల్తీపై సిట్ దర్యాప్తుకు కూటమి ప్రభుత్వం ఆదేశించినట్టు సమాచారం. దర్యాప్తు అధికారిగా ఎవరిని నియమించాలనే దానిపై ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ సాయంత్రానికి దర్యాప్తు అధికారి పేరు, విధివిధానాలతో జీవోను విడుదల చేసే అవకాశం ఉంది. తిరుమల లడ్డూ కల్తీపై సిట్ ను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. నిన్న మంత్రులతో కలిసి ఆయన మీడియా సమావేశాన్ని నిర్వహించారు. తెలిసి చేసినా, తెలియక చేసినా తప్పు తప్పేనని ఆయన అన్నారు. తిరుమలలో మహా అపచారానికి పాల్పడ్డారని చెప్పారు. టీటీడీని వ్యాపార సంస్థగా, రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారని మండిపడ్డారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నెయ్యి, ఇతర సరకుల సరఫరాకు సంబంధించి రివర్స్ టెండర్ల పేరుతో నిబంధనలు మార్చారని చంద్రబాబు మండిపడ్డారు. నిబంధనల ప్రకారం డెయిరీకి ఉండాల్సిన మూడేళ్ల కనీస అనుభవాన్ని ఏడాదికి తగ్గించారని విమర్శించారు. రివర్స్ టెండరింగ్ పేరుతో ఇష్టానుసారం వ్యవహరించారని దుయ్యబట్టారు. అనుభవం లేని వారికి కాంట్రాక్ట్ ఇవ్వడంతో... వారు నాసిరకం నెయ్యిని సరఫరా చేశారని ముఖ్యమంత్రి చెప్పారు. స్వామివారి పవిత్రమైన లడ్డూలో పంది కొవ్వు కలిసిందని తెలిసి ఎంతో మంది బాధపడ్డారని చెప్పారు. కల్తీ నెయ్యితో హిందువుల మనోభావాలను దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.


## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మహేశ్ బాబు



- వరద బాధితుల కోసం రూ. 50 లక్షలు, ఏఎంబీ సినిమాస్ తరపున మరో రూ. 10 లక్షల విరాళం
- మహేశ్ బాబు వెరీ లేటెస్ట్ న్యూలుక్ చూసి ఫ్యాన్స్ ఫిదా!
- న్యూ లుక్‌లో మహేశ్ బాబు
- రాజమౌళి సినిమాలో ఇదే లుక్ అంటూ ఊహాగానాలు

హైదరాబాద్: తమ అభిమాన హీరోలను చూసినప్పుడు అభిమానులు పొందే ఆనందమే వేరు. ఇక సదరు హీరో న్యూ లుక్‌లో కనపడితే వారి సంతోషానికి హద్దే వుండదు. ఇప్పుడు మహేష్ న్యూలుక్‌ను చూసి ఆయన ఫ్యాన్స్ అలాంటి అనుభూతికే లోనవుతున్నారు. మహేశ్, రాజమౌళి కలయికలో మిగతా..2లో

## త్వరలోనే నామినేటెడ్ పోస్టుల భర్తీ....



2లో

మూడు పార్టీల్లో కష్టపడిన వారికి ప్రాధాన్యం

మంత్రులు, ఎమ్మెల్యేలు, గ్రామస్థాయి నేతలతో టెలికాన్ఫరెన్స్

కార్యకర్తలకు ఇచ్చే ప్రమాద బీమా రూ.5 లక్షలకు పెంపు

100 రోజుల్లో ఏం చేశామో ప్రజలకు వివరించాలన్న చంద్రబాబు

# గిన్నిస్ బుక్ లోకి ఎక్కిన మెగాస్టార్ చిరంజీవి...

### అదిరిపోయే రికార్డ్

- 1978 సెప్టెంబరు 22న కెరీర్ ప్రారంభించిన చిరంజీవి
- కెరీర్ లో 156 చిత్రాల్లో నటించిన మెగాస్టార్
- 537 పాటల్లో 24 వేల డ్యాన్స్ స్టెప్పులతో గిన్నిస్ బుక్ రికార్డ్
- హైదరాబాదులో గిన్నిస్ బుక్ రికార్డు ప్రదానోత్సవం
- నాకు ఈ గిన్నిస్ రికార్డు దక్కడానికి కారణం అదే అనుకుంటా!: చిరంజీవి



హైదరాబాదు: కోట్లాది మంది అభిమానుల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించిన టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి తాజాగా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించారు. చిరంజీవి ఏ అంశంలో గిన్నిస్ బుక్ లోకి ఎక్కారన్నది అత్యంత ఆసక్తి కలిగించే అంశం. చిరంజీవి తన 45 ఏళ్ల కెరీర్ లో 156 సినిమాల్లో నటించి, 537 పాటల్లో 24,000 డ్యాన్స్ స్టెప్పులు వేశారు. మరే నటుడూ ఇన్ని డ్యాన్స్ స్టెప్పులు వేసిన దాఖలాలు లేవు. చిరంజీవి 1978 సెప్టెంబరు 22న తన కెరీర్ ప్రారంభించారు. భారతీయ సినీ చరిత్రలో మరే నటుడికి సాధ్యం కాని రీతిలో అత్యధిక స్టెప్పులతో గిన్నిస్ బుక్ రికార్డు నమోదు చేశారు. ఇవాళ హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో గిన్నిస్ బుక్ ప్రతినిధులు హాజరైన చిరంజీవికి రికార్డును అందజేశారు. చిరంజీవి బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్ ఖాన్ చేతులమీదుగా అందుకోవడం విశేషం. కాగా, ఈ కార్యక్రమానికి టాలీవుడ్ సినీ ప్రముఖులతో పాటు మెగా ఫ్యామిలీ మెంబర్స్ అల్లు అరవింద్, సుస్మిత, వరుణ్ తేజ్, సాయి దుర్గా తేజ్, వైష్ణవ్ తేజ్ తదితరులు హాజరయ్యారు. మిగతా..2లో

## కావూరీహిల్స్ పార్క్ లోని స్పోర్ట్స్ అకాడమీని తొలగించిన హైడ్రా



2లో

- కావూరీహిల్స్ పార్క్ లో అక్రమ నిర్మాణాల కూల్చివేత
- అసోసియేషన్ నుంచి లీజుకు తీసుకున్నామని అకాడమీ నిర్వాహకుల వివరణ
- కోర్టు ఆదేశాలతోనే తొలగించామన్న హైడ్రా చీఫ్ రంగనాథ్

# జగన్ పై చంద్రబాబు ఫైర్

- తప్పు చేసి ప్రధానికి లేఖ రాయడానికి నీకు బుద్ధి ఉండక్కర్లా!
- తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్న తిరుమల లడ్డూ వ్యవహారం
- ప్రధానికి లేఖ రాసిన జగన్
- నీది అసలు మనిషి పుట్టుకేనా? అంటూ చంద్రబాబు ఆగ్రహం
- నువ్వు ఏంచేసినా నడుస్తుందనుకుంటున్నావా? అంటూ మండిపాటు



అమరావతి: తిరుపతి లడ్డూ వ్యవహారంలో వైసీపీ అధినేత జగన్ ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాయడం తెలిసిందే. దీనిపై ఏపీ సీఎం చంద్రబాబు ఘాటుగా స్పందించారు. తప్పు చేసిందే కాకుండా, పైగా ప్రధానికి లేఖ రాయడం కూడానా! అంటూ మండిపడ్డారు. తప్పిదానికి పాల్పడి ప్రధానికి లేఖ రాయడానికి బుద్ధి ఉండక్కర్లా? నువ్వు ఏం చేసినా నడుస్తుందనుకుంటున్నావా? నీది అసలు మనిషి పుట్టుకేనా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరిచి గీపెట్టి, హైరేంజిలో బుకాయిస్తే మీ పాపాలు కొట్టుకుని పోతాయా? మిగతా..2లో

## లడ్డూ ప్రసాదం కల్తీ.. శ్రీవారి ఆలయంలో శాంతి హెూమం



2లో

- దేశవ్యాప్తంగా శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారం ప్రకంపనలు
- ఈ ఘటన నేపథ్యంలో ఆలయంలోని యాగశాలలో అర్చకుల శాంతి హెూమం
- శ్రీవారి లడ్డూ తయారీకి వాడే నెయ్యిలో దోషం వల్ల అపచారం కలిగిందన్న ఈఓ శ్యామలరావు

# ఆ కుర్చీ ఎప్పటికైనా కేజ్రీవాల్ దే

రాముడు వనవాసానికి వెళితే భరతుడిలా బాధ్యతలు చేపట్టా

ఆ కుర్చీ ఎప్పటికైనా కేజ్రీవాల్ దే అంటూ మాజీ సీఎం కుర్చీని పక్కనే పెట్టుకున్న అతిశీ

బాధ్యతలు స్వీకరించాక మీడియాతో మాట్లాడిన అతిశీ

ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్ కు మరోసారి పట్టం కడతారు



ఢిల్లీ: రామాయణంలో రాజ్యాన్ని వదిలిపెట్టి రాముడు వనవాసానికి వెళితే ఆయన పాదుకలకు పట్టం కట్టి పాలించిన భరతుడిలా ఢిల్లీ ప్రభుత్వ బాధ్యతలు చేపట్టానని సీఎం అతిశీ పేర్కొన్నారు. అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా నేపథ్యంలో మిగతా..2లో

# పని ఒత్తిడితో పాటు ఒత్తిడి నిర్వహణ బోధన జరగాలి

ఢిల్లీ: విద్యార్థులకు విద్యను అందించడంతో పాటు పని ఒత్తిడి నిర్వహణ మీద బోధన జరగాల్సి ఉందని, సీఏ చదివిన యువతి పని ఒత్తిడిని భరించలేకపోయిందన్న వార్త తనను కలచివేసిందన్నారు. అయితే నిర్మలా సీతారామన్ ఏ కంపెనీ పేరు, యువతి పేరును ప్రస్తావించలేదు. కానీ ఇటీవల యర్నెస్ట్ యంగ్ ఇండియా ఉద్యోగి మరణాన్ని ఉద్దేశిస్తూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. విద్యార్థులకు విద్యతో పాటు పని ఒత్తిడిని జయించడం కూడా విద్యా సంస్థలు బోధించాలన్నారు. ఆమె వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. క్షీణిస్తున్న పని పరిస్థితుల గురించి మాట్లాడకుండా... పని ఒత్తిడిని జయించడం గురించి మాట్లాడటం సరికాదని కాంగ్రెస్ పేర్కొంది. కార్పోరేట్లకు ఇబ్బంది వచ్చినప్పుడే ఆర్థికమంత్రి పట్టించుకుంటారని, కార్పోరేట్ శ్రమ దోపిడీకి గురైన అన్నాసెబాస్టియన్ వంటి వారి బాధలు పట్టవని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ విమర్శించారు. బాధితురాలికి, ఆమె కుటుంబానికి అండగా నిలవాల్సింది పోయి... ఆమెదే తప్పన్నట్లుగా మాట్లాడటం సరికాదన్నారు. క్లిష్టమైన కోర్సుల్లో ఒకటైన చార్టర్డ్ అకౌంటెన్సీ చేసిన యువతికి పని ఒత్తిడి గురంచి చెప్పాల్సిన అవసరం లేదని శివసేన (యూబీటీ) నేత ప్రియాంక చతుర్వేది మండిపడ్డారు. పని విధానం, సుదీర్ఘ పని గంటలు వంటి అంశాల గురించి ఆర్థికమంత్రి మాట్లాడాలని హితవు పలికారు. సన్నిత అంశాల పట్ల ఆచితూచి మాట్లాడాలన్నారు.

## చందమామపై బయటపడ్డ భారీ బిలం..
# ప్రగ్యాన్ రోవర్ పరిశోధనలో గుర్తింపు

ఢిల్లీ: చంద్రుడి దక్షిణ ధ్రువంపై భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) విజయవంతంగా విక్రమ్ ల్యాండర్ ను దింపిన విషయం తెలిసిందే. చంద్రయాన్ 3 ప్రాజెక్టులో భాగంగా విక్రమ్ ల్యాండర్ తో పాటు ప్రగ్యాన్ రోవర్ ను ఇస్రో చంద్రుడిపైకి పంపింది. చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండ్ అయిన తర్వాత ప్రగ్యాన్ రోవర్ అక్కడి పరిస్థితిని ఫొటోలు తీసి పంపించింది. విక్రమ్ ల్యాండర్ నుంచి కొద్దిదూరం పాటు ప్రయాణించి చుట్టుపక్కల ప్రాంతాలను ఎక్స్ ప్లోర్ చేసింది. ఈ క్రమంలోనే అక్కడ భారీ బిలంను గుర్తించింది. ల్యాండ్ అయిన ప్రదేశాన్ని, దాని చుట్టుపక్కల ప్రాంతాలను ప్రగ్యాన్ రోవర్ ఫొటోలు తీసి విక్రమ్ ల్యాండర్ కు పంపగా.. విక్రమ్ వాటిని ఇస్రోకు చేరవేసింది. ఇలా అందుకున్న ఫొటోలను ఇస్రో శాస్త్రవేత్తలు విశ్లేషించి ఈ బిలంను గుర్తించారు. దాదాపు 160 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఈ బిలం చాలాకాలం కిందటే ఏర్పడిందని వారు అంచనా వేస్తున్నారు. సాధారణంగా అగ్ని పర్వతం బద్దలైనపుడు ఇలాంటి బిలాలు ఏర్పడతాయని చెప్పారు. చంద్రుడి సౌత్ పోల్ కు సుమారు 350 కిలోమీటర్ల దూరంలో ఈ బిలం ఉందని వివరించారు. కాగా, చంద్రుడి ఉపరితలంపై విజయవంతంగా ల్యాండైన విక్రమ్, అందులో పంపిన ప్రగ్యాన్ రోవర్ ప్రస్తుతం స్లీపింగ్ మోడ్ లో ఉన్నాయి. అక్కడ రాత్రి సమయం దాదాపు మనకు పద్నాలుగు రోజులు.. ఆ సమయంలో ఉష్ణోగ్రతలు మైనస్ కు పడిపోతాయని, ఆ ఉష్ణోగ్రతలో విక్రమ్ ల్యాండర్, ప్రగ్యాన్ రోవర్ లు పనిచేయలేవని సైంటిస్టులు వివరించారు. వాటి బ్యాటరీలు పూర్తిగా డ్రై అయిపోయాయని వివరించారు. ప్రస్తుతం అవి రెండూ చంద్రుడిపై నిద్రిస్తున్నాయని సైంటిస్టులు చెప్పారు.

## బిజెపి, ఆరెస్సెస్ విద్వేషాన్ని వ్యాప్తి చేస్తున్నాయి

జమ్మూ కాశ్మీర్ : బిజెపి దాని సైద్ధాంతిక గురువు అయిన ఆరెస్సెస్‌లు దేశమంతటా విద్వేషాన్ని, హింసను వ్యాప్తి చేస్తున్నాయని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ మండిపడ్డారు. జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలో సెప్టెంబర్ 25న రెండోదశ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం పూంచ్ జిల్లాలో జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'బిజెపి, ఆరెస్సెస్ నేతలు ఎక్కడికి వెళ్లినా కులాలు, ప్రాంతాలు, రాష్ట్రాలు, భాషల మధ్య విభేధాలు సృష్టించి సంఘర్షణను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తారు. పహారీ, గుజ్జర్ వర్గాల మధ్య చిచ్చు పెట్టేందుకు బిజెపి ప్రయత్నించింది. అయితే, ఆ పార్టీ చేసిన ఈ ప్రాజెక్టు విఫలమైంది' అని ఆయన అన్నారు. అందరినీ ఏకతాటిపైకి తెచ్చి, ప్రతిఒక్కరికీ వారి హక్కులను కల్పించేందుకు కాంగ్రెస్ ముందుకు సాగుతుంది. ప్రజలు కోరుకునేది, వారు ఏ పని చేయాలన్నా తాను పార్లమెంటులో ఎలాంటి సమస్యనైనా ప్రస్తావించేందుకు తాను సిద్ధమని, దానికి జమ్మూ కాశ్మీర్ ప్రజలు సూచనలివ్వడమే తరువాయి అని రాహుల్ పేర్కొన్నారు. లోక్‌సభ ఫలితాల తర్వాత ప్రతిపక్షాలు బలం పుంజుకున్నాయి. ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న ప్రజా వ్యతిరేక చట్టాలకు, విధానాలకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ఐక్యంగా నిలబడుతున్నాయి. దీంతో ప్రధాని నరేంద్రమోడీ విశ్వాసం కోల్పోయినట్ల ఆయన ముఖంలో స్పష్టంగా కనిపిస్తుంది. మేమంతా కలిసి ఆయనను సైకలాజికల్‌గా ప్రభావితం చేశాము. ఆయన ఒకప్పటిలా లేరని రాహుల్ అన్నారు. ఇండియా బ్లాక్ విద్వేషాలకు, హింసకు వ్యతిరేకం. బిజెపి అనుసరిస్తున్న ఈ అజెండాను 'ఇండియా బ్లాక్ ప్రేమ, కరుణలతో' ఎదుర్కొంటుంది అని రాహుల్ వ్యాఖ్యానించారు. కేంద్రపాలిత ప్రాంతాలను రాష్ట్రాలు, లేదా రాష్ట్రాలను కొత్త రాష్ట్రాలుగా విభజించడం జరుగుతుండగా.. ఒక్క జమ్మూ కాశ్మీర్‌నే రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించడం చరిత్రలో ఇదే తొలిసారి అని రాహుల్ కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కావూరీహిల్స్ పార్క్ లోని స్పోర్ట్స్ అకాడమీని తొలగించిన హైడ్రా

హైదరాబాద్: హైదరాబాదులో ప్రభుత్వ భూములు, చెరువులు కుంటలలో ఆక్రమణలను తొలగించే పనిలో హైడ్రా దూసుకుపోతోంది. అక్రమార్కులకు సింహస్వప్నంగా మారింది. భారీ నిర్మాణాలను, ఖరీదైన విల్లాల విషయంలోనూ వెనుకడుగు వేయడంలేదు. తాజాగా సోమవారం ఉదయం మాదాపూర్ లో హైడ్రా బుల్డోజర్లు తొలగింపులు చేపట్టాయి. కావూరిహిల్స్ లోని అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేస్తున్నాయి. స్థానిక పార్కులో నిర్వహిస్తున్న స్పోర్ట్స్ అకాడమీ నిర్మాణాలను హైడ్రా అధికారులు తొలగించారు. కొంతకాలంగా ఈ అకాడమీపై కావూరిహిల్స్ అసోసియేషన్ ఫిర్యాదు చేస్తుండడంతో తాజాగా రంగంలోకి దిగిన హైడ్రా.. బుల్డోజర్లతో అక్రమ నిర్మాణాలను తొలగించింది. కావూరిహిల్స్ పార్క్ అంటూ అధికారులు అక్కడ బోర్డు ఏర్పాటు చేశారు. అయితే, కావూరిహిల్స్ అసోసియేషన్ నుంచి ఈ స్థలాన్ని లీజుకు తీసుకుని స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేశామని నిర్వాహకులు చెబుతున్నారు. 25 ఏళ్లకు లీజుకు తీసుకున్నామని, ఆ గడువు పూర్తికాకముందే తొలగిస్తున్నారని ఆరోపించారు. అయితే, కోర్టు ఆదేశాలతోనే కావూరిహిల్స్ పార్క్ లో ఆక్రమణలను తొలగించామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ ఇచ్చారు.

## లడ్డూ ప్రసాదం కల్తీ.. శ్రీవారి ఆలయంలో శాంతి హోమం

తిరుమల: శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ ఘటన నేపథ్యంలో ఆలయంలోని యాగశాలలో టీటీడీ శాంతి హోమం నిర్వహిస్తున్నది. పాత్రశుద్ధి, యంత్రశుద్ధి, స్థల శుద్ధితో పాటు పంచగవ్య ప్రోక్షణతో ప్రాయశ్చిత్తం కార్యక్రమం కొనసాగుతున్నది. దోష నివారణ ఆలయ యాగశాలలో ఉదయం 6 గంటలకు ప్రారభమైన హోమం 10 గంటలకు ముగియనుంది. హోమంతోపాటు అన్ని పోటుల్లో అర్చకులు సంప్రోక్షణ చేయనున్నారు. వాస్తు యాగం అనంతరం లడ్డూపోటు, విక్రయాశాలలో వాస్తు శుద్ధి చేయనున్నారు. విమాన ప్రాకారం దగ్గర 3 హోమగుండాలతో మహా క్రతువు కొనసాగుతున్నది. 8 మంది అర్చకులు, ముగ్గురు ఆగమ సలహాదారులతో యాగం నిర్వహిస్తున్నారు. సమస్త దోష పరిహారం, సంశయాల నివృత్తి కోసం ప్రత్యేక సంకల్పంతో టీటీడీ ఈ యాగం ఏర్పాటు చేసింది. లడ్డూ పోటు, ద్రవ్యశాల, ఆలయ ప్రాంగణంతో పాటు గర్భాలయంలో సంప్రోక్షణ చేయాలని నిర్ణయించారు. హోమం తర్వాత అర్చకులు పంచగవ్య ప్రోక్షణ నిర్వహించనున్నారు ఈ కార్యక్రమంలో ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవో శ్యామలరావు మాట్లాడుతూ.. శ్రీవారి లడ్డూకు వాడే ఆవు నెయ్యిలో దోషం వల్ల అపచారం కలిగిందన్నారు. దీనికి ప్రాయశ్చిత్తంగా హోమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. హోమం తర్వాత అన్ని పోటుల్లో సంప్రోక్షణ చేస్తామన్నారు. కాగా, లడ్డూ పవిత్రత దోష పరిహారం కోసమే యాగం నిర్వహిస్తున్నామని అర్చకులు అన్నారు. సందేహాల నడుమ ముందుకు సాగలేమని, అందుకే శాంతియాగం నిర్వహిస్తున్నామని ఆలయ అర్చకులు రామకృష్ణ దీక్షితులు చెప్పారు.

# ఆ కుర్చీ ఎప్పటికైనా కేజ్రీవాల్ దే

మొదటి పేజి తరువాయి

శనివారం ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన అతిశీ.. ముఖ్యమంత్రి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ పై తనకున్న భక్తిని చాటుకున్నారు. గతంలో కేజ్రీవాల్ ఉపయోగించిన కుర్చీని పక్కన పెట్టుకుని తాను మరో కుర్చీలో ఆసీనులయ్యారు. ఆ కుర్చీ ఎప్పటికైనా కేజ్రీవాల్ దేనని చెప్పారు. నాలుగు నెలల తర్వాత జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఢిల్లీ ప్రజలు మరోమారు కేజ్రీవాల్ కు పట్టం కడతారని, ఈ కుర్చీలో మరోమారు ఆయనను కూర్చోబెడతారని తనకు విశ్వాసం ఉందన్నారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. రామాయణంలో భరతుడితో తనను తాను పోల్చుకున్నారు. రాముడు వనవాసం వెళితే ఆయన తరఫున ప్రతినిధిగా పాలనా బాధ్యతలను భరతుడు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం తాను కూడా అదేవిధంగా బాధ్యతలు చేపట్టానని వివరించారు. నాలుగు నెలల తర్వాత కేజ్రీవాల్ తిరిగి ఇక్కడికి (సీఎంవోకు) వస్తారని, అప్పటి వరకు పాలన కుంటుపడకుండా తాను చూసుకుంటానని అతిశీ చెప్పుకొచ్చారు.

# జగన్ పై చంద్రబాబు ఫైర్

మొదటి పేజి తరువాయి

అరిచి గీపెట్టి, హైరేంజిలో బుకాయిస్తే మీ పాపాలు కొట్టుకుని పోతాయా? అని ప్రశ్నించారు. శ్రీవారికి తీరని ద్రోహం చేసి చరిత్రహీనులయ్యారని... ఇప్పుడు న్యాయమా? ధర్మమా? అంటూ నీతి వచనాలు పలుకుతున్నారని చంద్రబాబు విమర్శించారు. గతంలో సోనియా గాంధీ, అబ్దుల్ కలాం వంటివారే తిరుమల వచ్చినప్పుడు, వెంకటేశ్వరస్వామిపై నమ్మకం ఉందని అఫిడవిట్ ఇచ్చారని, వాళ్లకంటే మీరు గొప్పవాళ్లా? అని నిలదీశారు. భూమన తన కుమార్తె పెళ్లిని క్రైస్తవ సంప్రదాయం ప్రకారం చేశారని చంద్రబాబు వెల్లడించారు. అలాంటి వ్యక్తికి టీటీడీ చైర్మన్ పదవి ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చరిత్రలో ఎప్పటికీ క్షమించరాని నేరం చేశారని అన్నారు. కాగా, తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై ఐజీ స్థాయి అధికారితో సిట్ వేస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. దీనిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయిస్తామని, సిట్ దర్యాప్తు చేసి రిపోర్టు ఇస్తుందని తెలిపారు. ప్రజల మనోభావాలతో ఆడుకునే హక్కు ఎవరికీ లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. తిరుమల శ్రీవారి ప్రసాదం విషయంలో జరిగిన అపచారం తొలగిపోయేందుకు రేపు ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు శాంతిహోమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పంచద్రవ్య సంప్రోక్షణ కూడా చేపడతామని పేర్కొన్నారు.

# గిన్నిస్ బుక్ లోకి ఎక్కిన మెగాస్టార్ చిరంజీవి...

## నాకు ఈ గిన్నిస్ రికార్డు దక్కడానికి కారణం అదే అనుకుంటా!: చిరంజీవి

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి కీర్తికిరీటంలో మరో కలికితురాయి చేరింది. భారతీయ సినీ చరిత్రలో ఒక అపురూపమైన నటుడు అని గుర్తిస్తూ ఆయనకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ సముచిత స్థానం కల్పించింది. తన సుదీర్ఘ సినీ కెరీర్ లో 156 సినిమాల్లో 537 పాటల్లో 24,000 డాన్స్ మూవ్స్ చేసినందుకు గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లో మెగాస్టార్ చిరంజీవి పేరు నమోదైంది. ఇవాళ హైదరాబాదులోని ఐటీసీ కోహినూర్ హోటల్ లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రకటన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి చిరంజీవి, గిన్నిస్ బుక్ ప్రతినిధులు, బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్ ఖాన్, టాలీవుడ్ ప్రముఖులు, మెగా కుటుంబ సభ్యులు, ఇతర రంగాలకు చెందినవారు హాజరయ్యారు. బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ చేతుల మీదుగా గిన్నిస్ రికార్డు సర్టిఫికెట్ అందుకున్న చిరంజీవి... అనంతరం మాట్లాడుతూ, నేను ఎదురు చూడని గొప్ప గౌరవం ఇది అని అభివర్ణించారు. నటన మీద కన్నా డాన్స్ మీద నాకున్న ఇష్టమే ఈ గిన్నిస్ అవార్డు రావడానికి కారణం అనుకుంటా అని వివరించారు. "చిన్నప్పటి నుంచి నేను డాన్స్ లు చేయడం అనేది నాకు ఎక్స్ ట్రా క్వాలిఫికేషన్ అయ్యింది. కొరియోగ్రాఫర్స్ వల్ల కూడా నా డాన్స్ లకు ప్రత్యేకత వచ్చింది. నటనకు అవార్డ్స్ వస్తాయి... కానీ ఈ రకంగా నా డాన్స్ లకు కూడా రికార్డు, అవార్డు వచ్చినందుకు సంతోషంగా ఉంది. ఈ విజయంలో నా దర్శకనిర్మాతలు అభిమానుల పాత్ర మరువలేనిది" అని వివరించారు.

## చిరంజీవి గిన్నిస్ రికార్డుపై చంద్రబాబు, రేవంత్ రెడ్డి స్పందన

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి అత్యధిక డ్యాన్స్ మూవ్ మెంట్స్ తో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించడం తెలిసిందే. నాలుగున్నర దశాబ్దాల సుదీర్ఘ కెరీర్ లో చిరంజీవి 156





సినిమాల్లో నటించారు. 537 పాటల్లో 24 వేల డ్యాన్స్ స్టెప్పులతో గిన్నిస్ బుక్ రికార్డు నమోదు చేశారు. ఇవాళ హైదరాబాదులో ఆయనకు గిన్నిస్ బుక్ వారు సర్టిఫికెట్ ప్రదానం చేశారు. దీనిపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి స్పందించారు. "మెగాస్టార్, పద్మవిభూషణ్ చిరంజీవి గారికి ఈ సందర్భంగా నా హృదయపూర్వక అభినందనలు. నటుడిగా, డ్యాన్సర్ గా భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన సినీ తారగా చిరంజీవిని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారు గుర్తించడం హర్షణీయం. తన ప్రతిభ, కళతో తెలుగు సినిమాకు అసమాన సేవలు అందించారు. ఇది చిరంజీవి కీర్తికిరీటంలో మరో కలికితురాయి మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల ప్రతిష్ఠను మరింత ఇనుమడింపజేస్తుంది" అని ఏపీ సీఎం చంద్రబాబు వివరించారు. ప్రముఖ సినీ నటుడు శ్రీ కొణిదెల చిరంజీవి గారికి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కడం తెలుగు వారు గర్వించదగిన విషయం అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ శుభ సందర్భంలో వారికి నా అభినందనలు అంటూ ట్వీట్ చేశారు.

## చిరంజీవి గారిది అద్భుతమైన ప్రస్థానం: కేటీఆర్

మెగాస్టార్ చిరంజీవి గిన్నిస్ బుక్ లో స్థానం సంపాదించడం పట్ల బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తొలి సినిమాతో అరంగేట్రం చేయడం నుంచి, అగ్రగామిగా నిలవడం వరకు చిరంజీవి గారిది ఎంత అద్భుతమైన ప్రస్థానం! అని అభివర్ణించారు. "సరిగ్గా ఇదే రోజున (సెప్టెంబరు 22) 1978లో చిరంజీవి గారు చిత్రసీమలో తనదైన ముద్ర వేశారు. ఇప్పుడు 46 ఏళ్ల తర్వాత భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత ఫలప్రదమైన హీరోగా ఆయన అసమాన ఘనతలను గుర్తించిన ప్రపంచం గిన్నిస్ బుక్ రికార్డుతో వేడుకగా జరుపుకుంటోంది. 156 సినిమాలు, 537 పాటలు, 24000 డ్యాన్స్ మూవ్ మెంట్స్, లెక్కలేనన్ని స్మృతులు... చిరంజీవి గారూ మీరు ఇప్పటికీ కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. సినిమా కళకు సరైన నిర్వచనంలా, అనేక తరాల వారిని సమ్మోహనంలో ముంచెత్తుతూ తెలుగు సినిమాకు గర్వకారణంలా నిలుస్తున్న మీకు శుభాభినందనలు" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## లెజెండ్ కు సెల్యూట్ చేస్తున్నాం: బీఆర్ఎస్ పార్టీ

చిరంజీవి గిన్నిస్ బుక్ రికార్డు సొంతం చేసుకోవడం పట్ల బీఆర్ఎస్ పార్టీ స్పందించింది. లెజెండ్ సెల్యూట్ చేస్తున్నామని ఓ ప్రకటనలో తెలిపింది. "చిరంజీవి గారూ... గిన్నిస్ బుక్ రికార్డు స్థాపించిన మీకు అభినందనలు... 46 ఏళ్ల కెరీర్, 156 సినిమాలు, 537 పాటలు, 24000 డ్యాన్స్ స్టెప్పులు... అద్భుతమైన ఘనత... తెలుగు సినిమా గర్వించదగిన క్షణాలు" అంటూ బీఆర్ఎస్ పార్టీ ట్వీట్ చేసింది.



# త్వరలోనే నామినేటెడ్.. పోస్టుల భర్తీ....

అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు నేడు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇన్చార్జిలు, గ్రామ స్థాయి టీడీపీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. త్వరలోనే నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పారు. నామినేటెడ్ పోస్టుల భర్తీకి కసరత్తు చేస్తున్నామని, కూటమిలోని మూడు పార్టీల్లో కష్టపడ్డ నేతలకు ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం అని, వారి త్యాగాలు చిరస్మరణీయం అని కొనియాడారు. కార్యకర్తలకు ఇచ్చే ప్రమాద బీమాను రూ.2 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పెంచామని వెల్లడించారు. పార్టీ స్కిల్ డెవలప్‌మెంట్, ఎంపవర్‌మెంట్ విభాగం ద్వారా యువతకు వివిధ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, ఎన్ఆర్ఐ టీడీపీ విభాగం ద్వారా విద్యార్థులకు శిక్షణను ఇచ్చి విదేశాల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నామని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని చంద్రబాబు చెప్పారు. 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలు అంటున్నారని వివరించారు. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ పథకం అమలు చేస్తామని తెలిపారు.

చంద్రబాబు వ్యాఖ్యల హైలైట్స్...

చరిత్రలో కనీవినీ ఎరుగని విజయాన్ని ప్రజలు మనకు ఇచ్చారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా మన పాలన ఉండాలి. గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి వ్యవస్థలను సర్వనాశనం చేసింది. నాడు వారు చేసిన పాపాలే నేడు ప్రజలకు శాపాలుగా మారాయి. జగన్మోహన్ రెడ్డి అసమర్ధ పాలన వల్ల జరిగిన నష్టాన్ని ప్రజా క్షేత్రంలో వివరించాలి. కూటమి ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లో మనం చేసిన పనులు ప్రజలకు తెలపాలి. గత పాలకులు పాపాలను ప్రజలకు తెలియజేయాలి. సంక్షేమం,అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తున్నాం. 2029 నాటికి టీడీపీని తిరుగులేని శక్తిగా మారుస్తా. ప్రజల సెంటిమెంట్ తోనూ ఆడుకునే స్థాయికి గత పాలకులు దిగజారారు. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి లడ్డూలో జంతువుల కొవ్వు వినియోగించారు. దోషులను వదలబోము. నేరం చేయడం, తప్పించుకోడానికి ఎదురుదాడి చేయడం అలవాటుగా మారింది. ఇలానే వదిలేస్తే అబద్ధాలను పదేపదే చెప్పి ప్రజలను మోసం చేస్తారు. అధికారం చేపట్టగానే తిరుమల నుండే ప్రక్షాళన మొదలు పెట్టాం. తిరుమలలో గోవింద నామస్మరణ తప్ప ఏ ఇతర నినాదాలు వినిపించకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. ప్రజలంతా ఇది మంచి ప్రభుత్వం అని భావిస్తున్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ఖజానాలో డబ్బులు లేకపోయినప్పటికీ ప్రభుత్వ యంత్రాంగాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకుంటున్నాం. గత అసమర్థ పాలనతో ప్రభుత్వంలోని పలు విభాగాలు గాడితప్పాయి. వాటిని సరిదిద్దుతున్నాము. పెండింగ్ బిల్లులను విడుదల చేస్తూ ముందుకు పోతున్నాం. మనది ప్రజా ప్రభుత్వం... ఆర్భాటాలు లేవు. 100 రోజుల్లో ఏం చేశామో ప్రజలకు చెప్పండి. నేతలు ఇంటింటికీ వెళ్లాలి. గ్రామ, వార్డు సచివాలయాలతో పార్టీ ప్రజాప్రతినిధులు సమన్వయం చేసుకోవాలి. చారిత్రాత్మక విజయం అందించిన ప్రజలకు మనం సంక్షేమం, అభివృద్ధి అందించాలి.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మహేశ్ బాబు

మొదటి పేజి తరువాయి



రూపొందనున్న చిత్రం త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనుంది. ఈ చిత్రంలో మహేశ్ ఎలా కనిపించబోతున్నాడనే విషయంపై అభిమానుల్లో కాస్త ఉత్కంఠ నెలకొంది. అయితే ఈ ఘట్టమనేని హీరో కూడా ప్రస్తుతం అదే మేకోవర్‌లో వున్నాడు. అడ్వెంచరస్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం ఇండియానా జోన్స్ నేపథ్యంలో వుంటుందని ఇటీవల రాజమౌళి తండ్రి, రచయిత విజయేంద్రప్రసాద్ ఓ ఇంటర్వ్యూలో చెప్పిన సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రంలో మహేశ్ లుక్‌పై రకరకాల వార్తలు ప్రచారంలో వున్నాయి. అయితే మహేశ్ తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వరద బాధితుల కోసం రూ. 50 లక్షలు, ఏఎంబీ సినిమాస్ తరపున మరో రూ. 10 లక్షల విరాళం అందజేశారు. జూబ్లీహిల్స్ లోని రేవంత్ నివాసంలో ఆయనను కలిసి చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మహేశ్ తో పాటు ఆయన సతీమణి నమ్రత కూడా వున్నారు. మహేశ్, రేవంత్ రెడ్డిని కలిసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలో లాంగ్ హెయిర్, గడ్డం, వైట్ ఫుల్‌హ్యాండ్ టీషర్ట్‌లో కనిపిస్తున్న మహేశ్ బాబును చూసి ఆయన అభిమానులు పండగ చేసుకుంటున్నారు. తమ హీరో రాజమౌళి సినిమాలో ఇదే లుక్‌లో కనిపించబోతున్నాడని చర్చించుకుంటున్నారు.

# బతుకమ్మ పండుగ.. విశేషాలు..!

పువ్వులనే దైవాలుగా పూజించే పండుగ..
మన బతుకమ్మ పండుగ.. విశేషాలు..!



హైదరాబాద్: దేవుళ్లను పువ్వులతో పూజించడం సహజం. కానీ పువ్వులనే దేవుళ్లుగా కొలిచే పండుగ ఒకటి ఉంది. అదే మన తెలంగాణ బతుకమ్మ పండుగ. ఇలా పువ్వులను పూజించే సంస్కృతి బహుషా ప్రపంచంలో ఎక్కడా ఉండకపోవచ్చు. మరికొద్ది రోజుల్లో తెలంగాణలో బతుకమ్మ సంబరాలు ప్రారంభం కానున్నాయి. తెలంగాణ ఉద్యమ కాలంలో పాటకు ఎంత ప్రాధాన్యం ఉండేదో.. బతుకమ్మకు కూడా అంతే ప్రాధాన్యం ఉండేది. తెలంగాణ అస్తిత్వ పోరాట చిహ్నంగా 'బతుకమ్మ' మారిందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అంతటి ప్రాధాన్యం కలిగిన బతుకమ్మ గురించి మరిన్ని విశేషాలు తెలుసుకుందాం..



ప్రతి ఏటా ఈ బతుకమ్మ పండుగ సమీపించే సమయానికి ప్రకృతి అంతా పూలవనంగా మారుతుంది. ప్రకృతిలో సేకరించిన పూలను ప్రకృతికే సమర్పించుకోవాలనే ఉద్దేశంతో బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేస్తారు. నిత్యనూతనమై తెలంగాణ వాకిట్లో సిరులొలికించే ప్రకృతి పండుగ బతుకమ్మను మహిళలు భక్తి పారవశ్యంతో జరుపుకోవడం ఆనవాయితీ. శీతాకాలపు తొలిరోజుల్లో వచ్చే ఈ పండుగ వేళ వర్షాలతో జలాశయాలు కళకళలాడుతుంటాయి. రకరకాల, రంగురంగుల పువ్వులు వికసించి కనువిందు చేస్తుంటాయి. గునుగుపూలు, తంగేడు పూలు ఎక్కడ చూసినా విరబూసి ఉంటాయి. బంతి, చేమంతి, నందివర్ధనం లాంటి పూలకు కూడా ఇదే సీజన్. సోంపు పూలు, టేకు పూలు కూడా ఇదే సీజన్‌లో లభిస్తాయి. గుమ్మడి, కట్లాయి, అల్లీపూలు ఇదే సమయంలో విరబూస్తాయి. అశ్వయుజ మాసం పెత్రమాస (మహాలయ అమావాస్య, పితృ అమావాస్య) తో బతుకమ్మ వేడుకలు ఆరంభమవుతాయి. అష్టమి వరకు కొనసాగే ఈ పండుగలో కేవలం ఆచారమే కాదు.. శాస్త్రీయత కూడా దాగి ఉంది. కొత్త బట్టలు



ధరించి, ఇత్తడి తాంబూలంలో గుమ్మడి ఆకులు పరిచి, వాటిమీద తంగేడు పూలు పేరుస్తారు. తర్వాత గునుగు, బంతి, చామంతి, అడవి చామంతి, ముత్యాల పువ్వు, రుద్రాక్ష, నీల గోరింట, పట్టుకుచ్చులు, కట్ల, బీర పువ్వులను బతుకమ్మలను పేర్చడంలో వినియోగిస్తారు. బతుకమ్మకు వాడే పువ్వులన్నీ ఔషధ గుణాలు కలిగి ఉంటాయి. తంగేడు పూలు గొంతు, మూత్ర సంబంధిత సమస్యలకు ఔషధంగా పనిచేస్తాయి. గునుగు పువ్వు యాంటీ డయేరియా, యాంటీ డయాబెటిక్ లక్షణాలు కలిగి ఉంటుంది. బంతి పువ్వు క్రిమిసంహారిణి, దోమలను నివారించే శక్తికలిగి ఉంటుంది. చామంతిని కాలిన గాయాలకు, దెబ్బలకు, కంటి సంబంధిత రోగాలకు, జీర్ణానికి ఔషధంగా వాడతారు. ఇది యాంటీ బ్యాక్టీరియా లక్షణాలు కలిగి కాలుష్య కారకాలైన బెంజిన్, అమ్మోనియా వాయువులను పీల్చుకుని గాలిని శుద్ధి చేస్తుంది. ఇలా బతుకమ్మ పేరిట వాడే ప్రతీ పువ్వుకు అనేక ఔషధ గుణాలున్నాయి. ఈ పువ్వులన్నింటినీ గోపురంలా పేర్చాక పైన గుమ్మడి పువ్వు గొడుగు పెడతారు. తమల పాకులో పసుపుతో చేసిన గౌరమ్మను ఉంచి పక్కనే దీపం వెలిగిస్తారు. పసుపు శుభసూచకం. అంతేకాదు క్రిమి సంహారిణి కూడా. ఇక దీపం జ్ఞానానికి సంకేతం. అది గాలిని శుద్ధి చేస్తుంది. క్రిములను హరిస్తుంది. బతుకమ్మల్లోని పూలకున్న ఔషధగుణాలు నిమజ్జనం సందర్భంగా నీటిని శుద్ధి చేసి, నీటి ద్వారా వచ్చే రోగాలను హరిస్తాయి. తొమ్మిది రోజులు జరుపుకునే బతుకమ్మ పండుగలో ఎన్నో విశిష్టతలు దాగి ఉన్నాయి. అడపడుచులు తమ మనోభావాలను పాటల ద్వారా వెల్లడిస్తారు. సంతోషాన్ని అడుగులు, చప్పట్ల ద్వారా ప్రదర్శిస్తారు.

స్త్రీల సౌందర్య ఆరాధనం, అలంకార నైపుణ్యం, కళాత్మక దృష్టి, బతుకమ్మను పేర్చడంలో ఉట్టిపడుతుంది. పండుగలో తల్లి బతుకమ్మ, పిల్ల బతుకమ్మలు పేర్చడం ద్వారా తల్లి పక్కనే పిల్ల ఉండాలనే స్త్రీమాతృ హృదయం ఎలాంటిదో అవగతమవుతుంది. త్రికోణం స్త్రీకి సంకేతం. త్రికోణం (పిరమిడ్ ఆకారం) లోని పసుపు ముద్ద సంతాన, సౌభాగ్య ప్రదాయిని అయిన గౌరీదేవికి చిహ్నమని పూర్వీకులు ఆడపడుచులకు అర్థమయ్యే రీతిలో చెబుతుంటారు. 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో' అంటూ సాయంత్రం ఇంటి ముందు కానీ, వీధిలో కానీ, దేవాలయంలో కానీ, చెరువు దగ్గర కానీ, వాగు దగ్గర కానీ ఆడపడుచులంతా చేరి బతుకమ్మలను మధ్యలో పెట్టుకుని పాటలు పాడతారు. ఒకరు పాట చెబుతుంటే మిగతా మహిళలు వంతపాడుతారు.

## ఏ రోజు ఏ బతుకమ్మ..!

ఏకంగా తొమ్మిది రోజులపాటు ఈ బతుకమ్మ ఉత్సవాలు జరుగుతాయి. తొమ్మిది రోజులు జరిగే ఈ బతుకమ్మ ఉత్సవాలను 9 వేర్వేరు పేర్లతో పిలుస్తారు. తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మ, రెండోరోజు అటుకుల బతుకమ్మ, మూడోరోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగో రోజు నాన బియ్యం బతుకమ్మ, ఐదోరోజు అట్ల బతుకమ్మ, ఆరోరోజు అలిగిన బతుకమ్మ, ఏడోరోజు వేప కాయల బతుకమ్మ, ఎనిమిదో రోజు వెన్న ముద్ద బతుకమ్మ, తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ. ఇలా రోజుకో పేరుతో అమ్మవారిని కొలుస్తారు. ఆరో రోజున అలిగిన బతుకమ్మకు నైవేద్యం ఉండదు. కానీ మిగిలిన అన్ని రోజుల్లో రోజుకో రకం పదార్థాలను అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు.

## జి వి ఎస్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో... ఘనంగా ఎన్.ఎస్.ఎస్ ఆవిర్భావ దినోత్సవం




కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నందు ఎన్.ఎస్.ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ జి. లక్ష్మీ సుధారాణి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ దశ నుంచే సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉత్తమ పౌరులుగా ఎదగాలని, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వై సుధాకర బాబు మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ ఆవిర్భావం, ప్రాముఖ్యతను వివరించారు. ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు సామాజిక స్పృహ, పర్యావరణ పరిరక్షణ, సేవా తత్పరత, దేశభక్తి కలిగి ఉండాలని తెలిపారు. కళాశాలలో వాలంటీర్లు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను గురించి తెలిపి, రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని వాలంటీర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలని వినతి



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):చేసిన పనులకు సంబంధించిన బిల్లులను చెల్లించాలని కోరుతూ కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ కు వలేటివారిపాలెం మండల సర్పంచ్ లు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ లు చేసిన పనులకు సంబంధించిన బిల్లులు ఎంపీడీవో పెండింగ్ ఉంచారని ఆమె దృష్టికి తీసుకొని వచ్చారు. మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించి దాదాపుగా రూ 35 లక్షల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని వివరించారు. అంతేకాకుండా మిగిలిన పనులను చేయవద్దంటూ ఒత్తిడి చేస్తున్నారని చెప్పారు. ఆయా గ్రామాల్లో సర్పంచ్ లు చేసే పనులు కూడా అధికారులు చేయనీయకుండా అడ్డుపడుతున్నారని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన సబ్ కలెక్టర్ ఫోన్ ద్వారా ఎంపీడీవోని వివరణ అడిగి తెలుసుకున్నారు. నిబంధన మేరకు పనిచేయాలని ఆమె అధికారులకు సూచించారు. నిబంధనలను అనుసరించి పెండింగ్ లో ఉన్న బిల్లులను క్లియర్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం జడ్పిటిసి (ప్రతినిధి), ఎంపీపీ, సర్పంచ్ లు పాల్గొన్నారు.

## జిల్లాలో అసాంఘీక కార్యకలాపాల అడ్డుకట్టే లక్ష్యం

### జిల్లా యస్.పి. కృష్ణకాంత్



స్టేట్ బ్యూరో (శుభోదయం న్యూస్) నెల్లూరు జిల్లా:సామాన్య ప్రజలలో ధైర్యం నింపుతూ పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచటానికి కోవూరు పరిధిలో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారుకోవూరు పరిధిలోని స్టవ్ బీడీ కాలనీ, లక్ష్మీ నారాయణ పురం నందు తెల్లవారుజామున కార్డన్ అండ్ సర్చ్ నిర్వహించిన నెల్లూరు పోలీసులు.జిల్లా యస్.పి. ఆదేశాల మేరకు రూరల్ డి.ఎస్.పి ఆద్వర్యంలో సి ఐ లు, ఎస్ ఐ లు,





సిబ్బంది, స్పెషల్ పార్టీలతో కలిపి సుమారు 150 మందితో ఆపరేషన్. సుమారు 1200 ఇళ్ళు తనిఖీ..సరైన పత్రాలు లేని 50 బైకులు, 6 ఆటోలు స్వాధీనం, 10 మంది రౌడీ షీటర్స్. సస్పెక్ట్ షీటర్స్ ఇళ్ళు తనిఖీ లు చేశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాల నివారణ, శాంతి భద్రతలను పరిరక్షణ, అసాంఘీక శక్తుల ఏరివేతే లక్ష్యం.ప్రత్యేక కార్యాచరణ ద్వారా జిల్లాలో హింసాత్మక చర్యలు అరికట్టుటకు ప్రణాళికలు. జిల్లాలో అసా ంఘీక కార్యకలాపాల నిర్మూలనకు కఠిన ఆదేశాలు.. అతిక్రమించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు నమోదు చేస్తాం.ఆపరేషన్ ముఖ్య ఉద్దేశ్యం పరారీలో ఉన్న నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం, వెండి, బంగారు వంటి చోరీ సొత్తు, అనుమానంగా ఉన్న రికార్డులు లేని అన్నీ వస్తువులు, వాహనాలు, అక్రమ మద్యం, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలు వాటివి గుర్తించి స్వాధీన పరుచుకోవడం.కోవూరు టౌన్ పరిధిలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా శోధించిన నెల్లూరు పోలీసులు.

## "భూ" బాధితులకు జనసేన పార్టీ అండగా ఉంటుంది! - కనపర్తి



టంగుటూరు, (శుభోదయం న్యూస్): భూమిని పరిశీలించామని 'భూ' బాధితులకు జనసేన పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ కొండేపి నియోజకవర్గ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొన్నలూరు మండలం కోటపాడు గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ షేక్ అబ్దుల్ ఖాదర్ కోటపాడు గ్రామ సర్వేనెంబర్ 337 లో పూర్తి విస్తీర్ణం 7 ఎకరాల 27 సెంట్లు ఉండగా, దీనిలో ఐదు ఎకరాల భూమిని సర్వే నెంబర్ 337/ 2 నందు గతంలో ఆర్మీ జవాన్ షేక్ అబ్దుల్ ఖాదర్ కు కేటాయించడం జరిగిందని అయితే అబ్దుల్ ఖాదర్ 1985లో చనిపోవడం జరిగిందని మనోజ్ కుమార్ తెలిపారు. ఆ తరువాత ఆయన కుటుంబ సభ్యులు ఆ భూమిని అనుభవిస్తున్నారన్నారు. ఈ క్రమంలో బాలిరెడ్డిపాలెంకి చెందిన సంగన కోటేశ్వరరావు తండ్రి యలమంద అనే వ్యక్తి బోగస్ పట్టా పుట్టించి, అబ్దుల్ ఖాదర్ కి చెందిన 2 ఎకరాల 49 సెంట్లును వారి పేరు మీద ఆన్లైన్లో నమోదు చేసుకోవటం జరిగిందన్నారు. ఏ విషయం తమ దృష్టికి రావడంతో ఆయా సర్వే నెంబర్ లో ఉన్న భూమిని మంగళవారం పరిశీలించడం జరిగిందని మనోజ్ కుమార్ తెలిపారు. ఈ విషయంపై బాధితులకు న్యాయం చేసేందుకు, జనసేన పార్టీ త్వరలో జిల్లా స్థాయి సంబంధిత అధికారులను కలిసి విన్నవించడం జరుగుతుందన్నారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు బాధితులకు అండగా ఉంటామని మనోజ్ కుమార్ తెలిపారు.

## టంగుటూరులో 'పొలం పిలుస్తుంది' అవగాహన సదస్సు!



టంగుటూరు, (శుభోదయం న్యూస్): స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణంలో మంగళవారం మండల వ్యవసాయ శాఖ మరియు వివిధ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తుంది' అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి పంచాయతీ సర్పంచ్ శ్రీమతి మద్దిరాల మమత సభాధ్యక్షత




వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి శ్రీమతి జి స్వర్ణలత మాట్లాడుతూ శనగ విత్తనాలపై అవగాహన, ఆవశ్యకత గురించి రైతులకు వివరించడం జరిగింది. ఎంపీడీవో శ్రీమతి రత్నజ్యోతి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం రైతులు పొందుటకు కావలసిన సాంకేతిక అంశాల గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా పొలం పిలుస్తుంది పోస్టర్లను విడుదల చేయటం జరిగింది. ఈ క్రమంలో రైతులకు భూసార పరీక్ష పత్రాలు, పంట సాగు హక్కు పత్రాలు రైతులకు అందచేయడం జరిగింది. ఈ సదస్సులో మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, మాజీ ఎంపీపీ చదరవాడ చంద్రశేఖర్, బెజవాడ వెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రెటరీ ఎన్ జగదీష్ బాబు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు వారి సిబ్బంది ,రైతులు పాల్గొనడం జరిగింది.

## బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆటల పోటీలను ప్రారంభించిన....

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



కారంపూడి మండలం, (శుభోదయం న్యూస్): కారంపూడి మండలంలోని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముందుగా కారంపూడిలో భారీగా ఏర్పాటు చేసిన బేకరీను ప్రారంభించారు. అనంతరం స్థానిక బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆటల పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు పిన్నెల్లి శ్రీవిద్య అందించిన టీషర్టులను క్రీడాకారులకు బహుకరించారు. ఆయన మాట్లాడుతూ అత్యుత్తమ విద్యా బోధన చేయగల టీచర్లు ఉన్నారని విశాలమైన ఆట స్థలం తో పాటు కూటమి ప్రభుత్వం విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. చదువుల్లో ప్రస్తుతం బాలికలదే అగ్రస్థానం అని బాలికలతో పాటు పోటీపడి




బాలురు సైతం చదవాలని సూచించారు కొంతమంది చెడు వ్యసనాలకు అలవాటు పడి విద్యను దూరం చేసుకుంటున్నారని భవిష్యత్తులో విద్య ఎంతో ఉపయోగపడుతుందని గుర్తించి బాలికలతో పోటీపడి బాలురు సైతం విద్యను అభ్యసించాలని కోరారు. కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామ శివారులోనీ చిరుమామిళ్ల సుబ్బయ్య పొలంలో పొలం పిలుస్తుంది రా కార్యక్రమంలో కంది చేలో ఎద్దులతో దుక్కి దున్ని రైతులని ప్రోత్సహించారు అనంతరం పొలం పిలుస్తుంది రా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ "పొలం పిలుస్తోంది...రా " కార్యక్రమం రైతులకు పెట్టుబడులు తగ్గించి దిగుబడులు పెంచేందుకు తోడ్పడుతుంది. ఆధునిక సేద్యంపై ఏ విధంగా అడుగులు వేయాలో రైతులకు అర్థమయ్యేలా వివరించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. ప్రతి రైతు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉన్నం. లక్ష్మీనారాయణ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి.అంజయ్య, పంగులూరి. పుల్లయ్య, చప్పిడి రాము, గోళ్ళ సురేష్ యాదవ్, బొల్లినేడి శీను, జనసేన సమన్వయకర్త బుసా రామాంజనేయులు, కేసనపల్లి. కృష్ణ బాబు, మునుగోడు సత్యం, నీళ్ల అంజయ్య, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, కొండపల్లి. అప్పారావు, చిరుమామిళ్ళ శ్రీను, బొల్లినేని హరికృష్ణ, పంగులూరి. లక్ష్మయ్య, కిలారి పవన్, వట్టికొండ పెద్దబ్బాయి, చిరుమామిళ్ల రామ లక్ష్మయ్య, బోలినేడి మల్లికార్జునరావు, ఎంపీడీఓ గంట శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మండల అధికారి యలమందారెడ్డి, ఏపీఓ కోటిరెడ్డి, మరియు వ్యవసాయ శాఖ అధికారులు, కూటమీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు లింగసముద్రంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు పర్యటన



లింగసముద్రం మండలం, (శుభోదయం న్యూస్ ): రాష్ట్రంలో మహాకూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా లింగసముద్రంలో ఎమ్మెల్యే శ్రీ ఇంటూరి నాగేశ్వరావు పర్యటించనున్నారు. ఈ 100 రోజుల్లో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించడంలో భాగంగా....కందుకూరు శాసనసభ్యులు శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు, బుధవారం (25-09-24) ఉదయం 9.30 గంటలకు లింగసముద్రంలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. ముందుగా అంబేద్కర్ నగర్ లో ఇళ్లకు వెళ్లి ప్రజలకు కరపత్రాలు అందజేస్తారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం వద్ద జరిగే ప్రజావేదికలో పాల్గొంటారు. కావున తెలుగుదేశం- జనసేన - బిజెపి నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలనివేముల గోపాల్ రావు, లింగసముద్రం మండల టిడిపి అధ్యక్షులు ఒక ప్రకటనలో తెలిపారు.

## దామచర్ల సత్యకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి!





టంగుటూరు, (శుభోదయం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోర్టులు మరియు హార్బర్ నిర్వహణ కమిటీ (మారి టైం) చైర్మన్ గా నూతనంగా నియమితులైనదామచర్ల సత్యకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి నాయకులు మంగళవారం ఒంగోలులోని ఆయన స్వగృహంలో కలిసి పుష్పగుచ్ఛలతో ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొండేపి నియోజకవర్గ, మండల స్థాయిలో పార్టీ శ్రేణులు బాణాసంచాలు కాల్చి స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు.

## మల్ రెడ్డి పల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



తనకల్లు, (శుభోదయం న్యూస్) : తనకల్లు మండలం మల్లిరెడ్డి పల్లి పంచాయతీలోని పెద్దపల్లి మరియు నక్కరాల తండాలో వ్యవసాయ అధికారులు మరియు అనుబంధ శాఖ వాళ్ళు పోలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా రైతులకు వేరుశెనగ పంటలో రైతులకు అధిక దిగుబడి ఏ విధంగా సాధించాలో వివరించడం జరిగింది. వేరుశెనగ పంటలో ఆధునిక పద్ధతులు మరియు కొత్త వంగడాలు ఆచరిస్తే అధిక దిగుబడును సాధించవచ్చని వ్యవసాయ అధికారులు తెలియజేశారు అదేవిధంగా వేసవిలో వేసవి దిక్కులు దున్నుకుంటే చీడపీడను నివారించవచ్చు అని తెలియజేయడం జరిగింది మరియు విత్తేటప్పుడు విత్తనాలకు విత్తన శుద్ధి చేసుకుంటే తర్వాత వచ్చే తెగుళ్లు గాని పురుగు లను నివారించవచ్చని తెలియజేయడం జరిగింది .ఒక కిలో వేరుశెనగ విత్తనానికి ఒక గ్రామ్ టిబు కొనజోల్ గాని మూడు గ్రాముల మ్యాంగోజం మందును గాని విత్తనానికి పట్టించి విత్తన శుద్ధి చేస్తే తరువాత వచ్చే తెగుళ్లను నివారించవచ్చని రైతులకు తెలియజేయడం జరిగింది అదేవిధంగా ఒక కిలో వేరుశెనగ విత్తనానికి రెండు ఎంఎల్ ఇమిడా క్రోప్రింట్ 17.8 ఎస్ఎల్ కలిపి విత్తన శుద్ధి చేసుకుంటే తర్వాత వచ్చే వేరుశెనగ పంటలో నీ ముప్వకుల్లు తెగులును నివారించవచ్చు అని రైతులకు తెలియజేయడం జరిగింది మరియు మేర సార్లు జొన్న లేదా మొక్కజొన్న కానీ వేసుకుంటే తర్వాత వచ్చు పురుగులుగాని తెగులు నుంచి గాని వేరుశనగ పంటను కాపాడుకోవచ్చని తెలియజేయడం జరిగింది. పక్షిస్తావరాలు ఏర్పాటు చేసుకుంటే ఒక ఎకరాకి 6 నుంచి 8 వరకు ఏర్పాటు చేసుకుంటే పురుగుమందుల పెట్టుబడిని రైతులు తగ్గించుకోవచ్చని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా పూత టైంలో జిప్సం ఒక ఎకరాకి 200 కేజీలు వేసుకుంటే అధిక దిగుబడులు పొందవచ్చు అని తెలియజేయడం జరిగింది అదేవిధంగా పంట మార్పిడి చేసుకుంటే నేల ఆరోగ్యము మరియు పైరు ఆరోగ్యం కూడా కాపాడుకోవచ్చని రైతులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి శ్రీహరి నాయక్ , జన జాగృతి సంస్థ ప్రతినిధులు పశుసంవర్ధక శాఖ అధికారులు మరియు మెహతాజ్ ఎంపీ ఈవో మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## ఇల్లు కాలిపోయిన నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్...





రేగొండ, (శుభోదయం న్యూస్): రేగొండ మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన అల్లే స్వప్న ఇల్లు రెండు రోజుల క్రితం విద్యుత్ షాక్ తో ఇల్లు మొత్తం కాలిపోయి ఇంటిలోని సామాను కూడా కాలిపోవడంతో తినడానికి తిండి కట్టుకోవడానికి బట్టలు ఉండడానికి ఇల్లు లేని పరిస్థితి నెలకొనడంతో వారి పరిస్థితి గురించి సోషల్ మీడియాలో రావడంతో జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి ఆదేశాల మేరకు రేగొండ మండల్ ఇంచార్జ్ ఆకుల ప్రతాప్, తిరుమలగిరి గ్రామంలోని అల్లే స్వప్న , ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి నిత్యవసర సరుకులు, బట్టలు, 25 కేజీల రైస్ బ్యాగ్ మరియు 3000 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు ఈ కార్యక్రమానికి వెన్నెపు రెడ్డి అర్జున్,చింత కింది రాజు,అఫ్రోజ్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్ పంపిణి చేసిన కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు

### ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్న ఆదేశానుసారం



లింగంపేట్ (శుభోదయం న్యూస్ ): మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన గారబోయిన సురేష్, తండ్రి రాములుకు ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశానుసారం లింగంపేట్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్ గారి చేతుల మీదుగా సీఎంఆర్ ఎఫ్ 60 వేల రూపాయల చెక్కును పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## తిరుపతి లడ్డు ప్రపంచంలోనే ఒక చరిత్ర

-హిందూ సనాతన ధర్మం ఎంతో గొప్పది

సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): అన్ని లడ్డులలో తిరుపతి లడ్డుకు ఉన్న ప్రాముఖ్యత ప్రపంచంలో దేనికి లేదంటే అతిశయోక్తి కాదు అని శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం నాడు పత్రికా ముఖంగా మాట్లాడుతూ భక్తులు భక్తిశ్రద్ధలతో మహా ఇష్టంగా స్వీకరించే ప్రసాదాల్లో తిరుపతి లడ్డూదే తొలిస్థానం అన్నారు. కోట్లాది భక్తులు ఎంతో పవిత్రంగా భావించే తిరుపతి లడ్డును నలుగురికి పంచి తాము స్వీకరించే భక్తుల నమ్మకాన్ని నేడు కొల్లగొట్టారన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం తగిన శిక్ష విధిస్థాడన్నాడు. హిందూ సనాతన ధర్మం ఎంతో గొప్పదన్నారు. నేడు హిందూ సమాజం వైపు ప్రపంచ దేశాలు చూస్తున్నాయన్నారు.

## కేటీఆర్ తో కలిసి బీఆర్ఎస్ ప్రముఖులతో సమావేశమైన ఎంపీ రవిచంద్ర



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కార్యనిర్వాహక అధ్యక్షులు కే.టీ.రామారావు పార్టీకి చెందిన బీసీ ప్రముఖులతో సమావేశమయ్యారు పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర..తమిళనాడులో బీసీల సంక్షేమం, సముద్ధరణకు అమలవుతున్న పథకాలు,కార్యక్రమాల



అధ్యయనానికి పార్టీకి చెందిన బీసీ నాయకులు త్వరలో ఆ రాష్ట్రంలో పర్యటిస్తారు.ఈ సందర్భంగా కేటీఆర్ మంగళవారం తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు జోగు రామన్న,వీ.శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, బూడిద భిక్షమయ్య గౌడ్ తదితరులతో భేటీ అయ్యారు.బీసీ నాయకులతో కేటీఆర్ పలు అంశాలపై లోతుగా చర్చించారు,పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో తెలంగాణ బీసీ కమిషన్ మాజీ సభ్యులు జూలూరు గౌరీశంకర్, ఆంజనేయులు గౌడ్,శుభప్రద పటేల్, ఉపేంద్రాచారి,కిశోర్ గౌడ్, నాయకులు చిరుమళ్ల రాకేష్,గెల్లు శ్రీనివాస్ యాదవ్, రాజారాం యాదవ్, రవీందర్ సింగ్,ఆలకుంట హరి,వొడపల్లి మాధవ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కర ఘాట్ వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం



రామగుండం, సెప్టెంబర్24, (శుభోదయం న్యూస్): స్వచ్ఛతా హీ సేవా 2024 లో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో మంగళవారం గోదావరి పుష్కర ఘాట్ వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు, ఎన్ ఎస్ ఎస్ , ఎన్ సి సి క్యాడెట్లు స్వచ్ఛందంగా పాల్గొని నదీ తీరాన్ని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జై కిషన్ ఓజా , రామగుండం నగర పాలక సంస్థ సెక్రెటరీ రాజు , హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ భవన్ లో కేటీఆర్ ని కలిసిన మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్

రామగుండం, సెప్టెంబర్24, (శుభోదయం న్యూస్): తెలంగాణ భవన్ లో కేటి రామారావు బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ని కలువడం జరిగింది. రామన్న జన్మదినశుభాకాంక్షలు తెలుపడం జరిగింది.నేను అన్న ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది అని తెలిపిన కోరుకంటి చందర్ మాజీ శాసనసభ్యులు బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు.

## గోదావరిఖని పోలీస్ స్టేషన్ పరిధిలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది

గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి



రామగుండం (శుభోదయం న్యూస్) : గోదావరిఖని పోలీస్ స్టేషన్ పరిధిలోని విట్టల్ నగర్ ఏరియాలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ ప్రోగ్రాం లో 10 లీటర్ల గుడుంబా, 18 లీటర్ల లిక్కర్, 13 నంబర్ ప్లేట్ లేని వెహికల్లను సీజ్ చేయడం జరిగింది. 250నుంచి 300 మందితో మాట్లాడటం జరిగింది. ముఖ్యంగా ఈ ప్రాంతం మొత్తం కూడా సింగరేణి కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు, కూలి పని చేసుకునే వారు ఎక్కువగా ఉంటారు. వీరు వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి జీవనం సాగిస్తున్నారు.



కొంతమంది ఇల్లులు కిరాయికి తీసుకొని ఉంటారు ఇందులో ఇంటి యజమానులకు తెలియజేయునది ఏమనగా ఎవరైనా మీ ఇంటిలో కిరాయికి ఉంటే అట్టి వ్యక్తులకు సంబంధించి పూర్తి వివరాలు తెలిసి ఉండాలి. వారు ఇక్కడి నుంచి వచ్చారు? ఏం చేస్తున్నారు? వాడి ఆధార్ కార్డులు కూడా తీసుకొని ఉండాలి. అదేవిధంగా మన ఏరియాలో గాంజాయి ఎక్కువ సరఫరా అవుతుంది అని ప్రచారం జరుగుతుంది, కావున ప్రతి ఒక్కరు కూడా ఈ గాంజాయి తాగే వారి గురించి గానీ, తెచ్చి అమ్మే వారి గురించి గానీ సమాచారం ఇవ్వాలని సూచించినది. మత్తు పదార్థాలను మన ఏరియా నుండి సమూలంగా నిర్మూలించాలని వివరించినైనది. ఈ ఏరియాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని వాటి యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. రోడ్ యాక్సిడెంట్లకు సంబంధించి వాహనాలు యొక్క వాహనదారులకు నడుపుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హెల్మెట్ ధరించడం, డాక్యుమెంట్లు కలిగి ఉండటం, తాగి బండి నడపకుండా ఉండటం వంటి వాటి గురించి వివరించడం జరిగింది. మైనర్ పిల్లలకు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి ఎట్టి పరిస్థితిలో కూడా వాహనం ఇవ్వరాదని చెప్పడం జరిగింది. సైబర్ నేరాలకు సంబంధించి ఏ విధంగా సైబర్ నేరగాళ్లు ఫోన్ కాల్ చేసి, మెసేజెస్ పంపి నేరాలకు పాల్పడతా వివరించడం జరిగింది కాబట్టి అందరూ కూడా ఈ సైబర్ నేరాలకు సైబర్ నేరాలకు లోనుకాకుండా తగు జాగ్రత్తలు సూచించనినది. సోషల్ మీడియా విషయం లో యువకులు ముఖ్యంగా మహిళలు, యువతులు జాగ్రత్తగా ఉండాలని, ఏలాంటి ఫోటోలను స్టేటస్ లో డిపి పెట్టుకోవడం కానీ, అప్లోడ్ చేయడం కానీ చేయకూడదు. సోషల్ మీడియాలో వాళ్ళు వచ్చే వాటిని నమ్మి మోసపోవద్దని సూచించడం జరిగింది.

## డంపు యాడ్ పనులు నిలిపివేయాలని కోరుతూ గుమ్మడిదల మండల అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ఎంపి రఘునందన్ రావుకి వినతిపత్రం



పటాన్చెరు (శుభోదయం న్యూస్) :సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామ పరిధిలోని ప్యారా నగర్ లో ఏర్పాటు చేయనున్న గ్రేటర్ హైదరాబాద్ జిహెచ్ఎంసి డంపింగ్ యార్డును తక్షణమే నిలపివేయాలని కోరుతూ మంగళ వారం గుమ్మడిదల అఖిలపక్ష నాయకులు ఎంపీ రఘునందన్ రావుకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవి ప్రాంతం పచ్చటి వాతావరణంతో కూడిన గుమ్మడిదల మండలంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం కారణంగా పూర్తిగా కలుషితంగా మారుతుందని అన్నారు. తద్వారా రైతులు నష్టపోవడమే కాక మండల ప్రజలు సైతం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని వాపోయారు. రైతులను మండల ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఈ డంపింగ్ యార్డ్ ఇక్కడ ఏర్పాటు చేయకుండా తక్షణమే పనులను నిలిపివేయాలని ఎంపీ రఘునందన్ రావుని కోరారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ నాయకులు కుమార్ గౌడ్ ,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు పలుకు గోవర్ధన్ రెడ్డి, ఎంపిటిసి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు దోమడుగు శంకర్ శ్రీనివాస్, నాయకులు దేవేందర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రవీందర్ రెడ్డి రాఘవరెడ్డి అంజిరెడ్డి ఆకుల సత్యనారాయణ, మాధవ రెడ్డి చెన్నం శెట్టి సూర్యనారాయణ, రామ్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చైల్డ్ హెల్ప్ లైన్ 1098 వారి ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు




గోదావరిఖని (శుభోదయం న్యూస్) : రామగుండం మండలం లో గల ఎంజేపీ హాస్టల్ రమేష్ నగర్ లో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గురించి పిల్లలకు అవగాహనా చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కో ఆర్డినేటర్ ఉమాదేవి మాట్లాడుతు పిల్లలకు బాల్యవివాహాలు, బాల కార్మికులు, బడి బయట పిల్లలు, తప్పిపోయిన పిల్లలు,ఫోక్సు చట్టం,అనాధ పిల్లలుపైన తెలిపిన వాటి గురించి పిల్లకు అవగాహన కల్పించడం జరిగింది అలాగే కౌన్సిలర్ సతీష్ మాట్లాడుతు పిల్లలకు ఎలాంటి ఆపద ఉన్న ఈ 1098 కి ఫోన్ చేయాలనీ పిల్లలకు చెప్పడం జరిగింది పిల్లలు మొబైల్ ఫోన్స్ కి దూరంగా ఉండాలని చెప్పడం జరిగింది పిల్లలకు ఏ లాంటి ఆపద ఉన్న 24 గంటలు పనిచేయడం జరుగుతుంది ఈ చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి కాల్ చేయాలనీ చెప్పడం జరిగింది ఈ యొక్క కార్యక్రమం లో స్కూల్ ప్రిన్సిపాల్ పద్మ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర స్థాయి రేషన్ డీలర్ల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పటాన్చెరు ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): తెలంగాణ రాష్ట్ర స్థాయి రేషన్ డీలర్ల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పటాన్చెరు శాసన సభ్యులు మైపాల్ రెడ్డి రేషన్ డీలర్ల సంఘం జాతీయ అధ్యక్షులు కృష్ణమూర్తి



హాజరయ్యారు రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపిన ఎమ్మెల్యే మైపాల్ రెడ్డి. ప్రధానంగా ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన విధంగా ప్రతి రేషన్ డీలర్ కు 5 వేల రూపాయల గౌరవ వేతనం, క్వింటాలుకు 300 రూపాయల కమిషన్ అందించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం జాతీయ అధ్యక్షులు కృష్ణమూర్తి, జాతీయ ప్రధాన కార్యదర్శి బోసు జి, రాష్ట్ర అధ్యక్షులు నాయికోటి రాజు, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి సుమారు 10 వేల మంది రేషన్ డీలర్లు హాజరయ్యారు.

## - పెద్దపల్లి జిల్లా - సూపర్డెంట్ రాబర్ట్ సర్ ని కలిసిన ధర్మ సమాజ్ పార్టీ నాయకులు




గోదావరిఖని టౌన్: సెప్టెంబర్24, (శుభోదయం న్యూస్) ధర్మ సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటి ఆధ్వర్యంలో ఈరోజు పెద్దపల్లి జిల్లా - సుపార్డెంట్ రాబర్ట్ సర్ గారిని కలవడం జరిగింది. పెద్దపల్లి జిల్లాలో లో ( %ూూ్రాజ% ) అమ్మ ఆదర్శ పాఠశాల గా ఎన్నికైన ప్రభుత్వ పాఠశాలల్లో నిధుల దుర్వినియోగం కాకుండా చూడాలని,పాఠశాల విద్యార్థుల కు అందించే మద్యాహ్నం భోజనం, నాణ్యత గా అందించా లని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు, ప్రభుత్వం ద్వారా ప్రతి నేల 2 సార్లు ఆరోగ్య పరీక్షలు చేయించడం.. పాఠశాల ఆవరణలో అపరిశుభ్రంగా ఉండకుండా చూడాలి, ప్రభుత్వ పాఠశాలలో శిధిలావస్థలో ఉన్న తరగతి గదులు సుందరీకరణ చేసే విధంగా చూడాలి, విద్యార్థులు చదువుకోవడం కోసం లైబ్రరీ మరియు ఫర్నిచర్ మరియు ప్రతి తరగతి గదుల్లో ఫ్యాన్ లు ఏర్పాట్లు చేయగలరు అని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు పెద్దపల్లి జిల్లా %ణజూ% - సూపర్డెంట్ %ఖ% రాబర్ట్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు కనకం గణేష్ , %ఞూ% జిల్లా నాయకులు ఏదుల శంకరయ్య , క్యాదాసి రమేష్ , మంతెన రమాకాంత్, క్యాదాసి రాజు , కుక్క అవినాష్ , అవునురి సతీష్ , ఏదుల ప్రవీణ్ , తదితరులు పాల్గొన్నారు.

## చెన్నాపూర్ నుండి రాజక్కపల్లి వరకు మంచి నీటి సౌకర్యం కొరకు లైన్ ఎస్టిమేట్ చేయండి..

అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే జీఎస్సార్...



రేగొండ, (శుభోదయం న్యూస్): రేగొండ మండలంలో చెన్నాపూర్ గ్రామం రూపిరెడ్డిపల్లి, దామరంచపల్లి క్రాస్ రోడ్డు, చిన్నకోడెపాక, విజ్జయ్యపల్లి మీదుగా రాజక్కపల్లి గ్రామం వరకు ఆయా గ్రామాల ప్రజలకు మంచి నీటి సౌకర్యం కొరకు తక్షణమే సంబంధిత శాఖల అధికారులు లైన్ ఎస్టిమేట్ తయారు చేసి ఇవ్వాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులకు సూచించారు. ఈరోజు సాయంత్రం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మిషన్ భగీరథ, ఆర్ డబ్ల్యూ ఎస్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ



సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చెన్నాపూర్ గ్రామం నుండి రాజక్కపల్లి గ్రామం వరకు మంచి నీటి సౌకర్యం కొరకు లైన్ ఎస్టిమేట్ చేయాలని కోరారు. అదేవిధంగా, దామరంచపల్లి, చిన్నకోడెపాక, విజ్జయ్యపల్లి, రాజక్కపల్లి గ్రామాల పరిధిలో ఉన్న లోలెవల్ వంతెనలు దెబ్బతిన్నాయని, వాటిని మరమ్మత్తులు చేయాలని పీఆర్ అధికారులను కోరారు. నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న రోడ్లు, మంచి నీటి పైపులైన్లు, సైడ్ డ్రైనేజీ తదితర పనుల పురోగతిపై ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు.

# పవన్ ప్రాయక్షితదీక్షకు మద్దతు



తనకల్లు, (శుభోదయం న్యూస్ ): కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదం తయారీలో జంతువుల కొవ్వు, ఫిష్ 5 ఆయిల్ వంటి అవశేషాలు ఉన్నటువంటి కల్తీ నెయ్యిని వినియోగించి కోట్లాది మంది శ్రీ వారి భక్తుల మనోభావాలను హిందూ సాంప్రదాయాలను అగౌరవ పరిచే విధంగా వ్యవహరించిన అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ,టీటీడీ చైర్మన్ వై వి .సుబ్బారెడ్డి ,ఈఓ ధర్మారెడ్డి చేసిన అపాచారాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు, జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా కదిరి పట్టణంలో స్వయంభువుగా వెలసిన శ్రీ మధ్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయం ప్రాంగణంలో కదిరి జనసేన పార్టీ ఇంచార్జీ భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్ డి ఏ కూటమి నాయకులు,కార్యకర్తలు , హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు,శ్రీ వారి భక్తులు ఈ ధర్మదీక్షలో పెద్దయెత్తున పాల్గొనడం జరిగింది. వారూ మాట్లాడుతూ వైసిపి నాయకులు జరిగిన అపాచారాన్ని ఖండించి, ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, అలాగే సనాతన ధర్మ పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా ఒక బోర్డు ఏర్పాటు చేయాలనీ కోరారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు చేస్తున్న ప్రాయక్షిత్త దీక్షకు మేమంతా మతాలకు, కులాలకు అతీతంగా సంఘీభవాన్ని మద్దతు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ కదిరి ఇంచార్జీ భైరవ ప్రసాద్, నాయకులు శివశంకర్,లక్ష్మణ్ కుటాల,అనురాధ, షమీమ్, పొరకాల రాజేంద్ర,గణేష్ నాయక్,అరవింద్, రవికుమార్, చౌదరి,జయవర్ధన్, కేవీ రమణ, ప్రతాప్,నవీన్, బిజెపి నాయకులు తలుపుల గంగాధర్, మైనుద్దీన్, మొహమ్మద్ ఇషాక్, రమేష్,వి హెచ్ పి రామ్మోహన్ , రవిచంద్ర నాయుడు , కొత్త రమేష్ , ధన్విత్, చలపతి ,శ్రీనివాసులు, టీడీపీ నాయకులు శేషు,వీరభద్ర, తదితర కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు భక్తులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపిన ఎస్సై చిరంజీవి



సిద్ధవటం, సెప్టెంబర్ 24, (శుభోదయం న్యూస్): మండల పరిధిలోని సిద్ధవటం గాడ్ల వీధిలో పెన్నా నది నుండి ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని రాత్రి వేళల్లో గుట్టు చప్పుడు కాకుండా ట్రాక్టర్లతో ఇసుక రవాణా చేసి ప్రభుత్వ ఖజానాకు గడ్డి పడుతుందని ఎస్సై చిరంజీవి ప్రత్యేక ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గాండ్లపాలెం పెన్నా నది నుండి ఇసుక అక్రమాలవాడ రాత్రివేళలో జోరుగా సాగుతున్నట్లు ప్రజల నుండి ఫిర్యాదులు రావడం తో సిబ్బందితో కలిసి జెసిబి యంత్రంతో ఇసుక అక్రమ రవాణా జరగకుండా వాహనాలు పెన్నాడదిలోనికి వెళ్లడానికి ఆస్కారం లేకుండా గారికి అడ్డంగా గోతులు తీశామని ఎస్ఐ తెలిపారు ఎవరైనా ప్రభుత్వం అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా జరిపితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు ఇస్కాక్రమ రవాణా జరగకుండా రాత్రిపూట రాత్రిపూట పోలీసు బృందాలను ఒక టీం గా ఏర్పాటు చేశామన్నారు ఇసుక అక్రమ రవాణా పై ప్రత్యేక ఏర్పాటు నిఘా ఉంచామని ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

# రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్గా బత్తుల




బుచ్చియ్యపేట, ( శుభోదయం న్యూస్): అనకాపల్లి జిల్లా టిడిపి అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబుకి రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ పదవి లభించింది. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నామినేటెడ్ పోస్టుల జాబితాలో తాతయ్యబాబుకు చోటు దక్కింది.గత సార్వత్రిక ఎన్నికలలో చోడవరం నుండి టిడిపి అభ్యర్థిగా పోటీ చేయాల్సి ఉంది.చివరి నిమిషంలో పార్టీ కేఎస్ఎన్ఎస్ రాజుకి అవకాశమిచ్చింది. గత వైసిపి ప్రభుత్వంలో చోడవరం టీడీపీ ఇన్చార్జిగా పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారు.ఆయన సేవలను గుర్తించి తొలి జాబితాలోనే సీఎం చంద్రబాబు అవకాశం కల్పించారు.బుచ్చయ్యపేట మండలం వడ్డాదికి చెందిన ఆయన గత 30 ఏళ్లుగా టీడీపీలో కొనసాగుతున్నారు.క్లిష్ట సమయంలో కూడా పార్టీ కోసం ఎంతో శ్రమించారు. పంచాయతీ వార్డు మెంబర్గా, సర్పంచ్ గా, బుచ్చయ్యపేట ఎంపీపీగా, జిల్లా ఆర్టీఏ మెంబర్గా ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.కూటమి ప్రభుత్వంలో ఆయన సేవలను గుర్తించి రాష్ట్రస్థాయి హౌసింగ్ బోర్డ్ చైర్మన్ పదవి ఇచ్చారు.తాతయ్య బాబుకి రాష్ట్ర స్థాయి పదవి రావడంతో ఆయన అభిమానులు పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తాతయ్య బాబుకి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# ఇది మంచి ప్రభుత్వం



బుచ్చియ్యపేట, (శుభోదయం న్యూస్): మేజర్ పంచాయతీ వడ్డాది పంచాయితీ కార్యాలయంలో మంగళవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కె. ఎస్. ఎన్.ఎస్. రాజు, రాష్ట్ర హౌసింగ్ బోర్డు ఛైర్మన్ బత్తుల తాతయ్య బాబు సంయుక్తం గా మాట్లాడుతూ మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం!' అని ప్రజల చేత అనిపించుకుంటోంది కూటమి ప్రభుత్వం అని అన్నారు. నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీ లో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టడం. పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇవ్వడం ఒకటైతే మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000లు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4.408 కోట్లు పంపిణీ చేయడం దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమ చరిత్ర. పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించడం. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన "ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్"ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారు. ప్రతి నెలా ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారు. రూ.1674.47 కోట్ల ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతను ఆదుకున్నారు. స్థానిక సంస్థలకు రూ.1452 కోట్లు ఇచ్చి పంచాయతీలకు ప్రాణం పోశారు. విజయవాడ నగరం వరదల్లో విలవిలలాడుతున్నప్పుడు 10 రోజుల పాటు బస్సులో ఉండి, నిద్రాహారాలు మాని, ప్రజలను ఓ తండ్రిలా చంద్రబాబు నాయుడు కాపాడుకున్నారు. కూటమి ప్రభుత్వం ఇక మీదట కూడా ప్రజల ఆకాంక్షలకు, అవసరాలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. సూపర్ సిక్స్ కార్యక్రమంలో భాగంగా దీపావళి నుండి మొదటి గ్యాస్ సిలిండర్ కూడా అందించడానికి ప్రభుత్వం సిద్ధమైందన్నారు. "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజు కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజక వర్గం పరిశీలకులు వి. ఎస్ .ఎన్ మూర్తి యాదవ్ ప్రభుత్వ అధికారులు పంచాయతీ ఈవో లవరాజు గారు, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు సర్పంచ్ లు, ఎంపీటీసీలు వివిధ హొదాల్లో ఉన్న కూటమి నాయకులు కార్యకర్తలు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆధునిక సేద్యం దిశగా 'పొలం పిలుస్తోంది'కి శ్రీకారం



రెంటచింతల(శుభోదయం న్యూస్): అన్నదాతకు అండగా నిలబడి వ్యవసాయాన్ని లాభసాటి చేయాలనే ఉద్దేశంతో ఎన్డీఏ ప్రభుత్వం సంకల్పించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమానికి మంగళవారం రెంటచింతలలో మండల వ్యవసాయశాఖ శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి బ్రహ్మారెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు,రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం పోస్టర్ ను పంట చేలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహణకు కార్యాచరణ ప్రణాళికతో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది, శాస్త్రవేత్తలు పొలం బాట పట్టి రైతులతో మమేకమై సాంకేతిక సేవలందిస్తామన్నారు. సాగు ఖర్చులు తగ్గించి నాణ్యమైన దిగుబడి పెంపే లక్ష్యంగా పనిచేసి నూతన విధానాలను రైతుల దరికి తీసుకెళ్ళి రైతుల ఆదాయాన్ని గణనీయంగా పెంచుతామన్నారు. రైతులకు ఆధునిక, వ్యవసాయ, సాంకేతిక సమాచారాన్ని, పరిజ్ఞానాన్ని చేరువ చేయటానికి 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా వ్యవసాయం అనుబంధ శాఖల పథకాలపై అవగాహన కల్పించటం, క్షేత్ర సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడం, తక్కువ పెట్టుబడి, అధిక ఉత్పత్తి, ఎక్కువ నికర ఆదాయం దిశగా రైతులను ప్రోత్సహించటం తదితర కార్యక్రమాలు చేపట్టనున్నట్టు తెలిపారు. ఆధునిక సేద్యం దిశగా రైతులు అడుగులు వేసేలా ప్రోత్సహించే ఈ కార్యక్రమం వారంలో రెండు రోజులు పాటు మంగళ, బుధవారాల్లో మండలంలోని రెండు గ్రామాల్లో నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు గొంతు సుమంత్ రెడ్డి, బోడపాటి రామకృష్ణ, సిద్దయ్య పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలో శనగపూల ఆద్వర్యంలో ఇది మన ప్రభుత్వం



రాజుపాలెం, (శుభోదయం న్యూస్): సత్తెనపల్లి నియోజకవర్గం శాసనసభ్యుడు,మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఆదేశాలతో రాజుపాలెం మండలం పెద్ద నెమలిపురి గ్రామం ఎస్సీ కాలనీ లో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం 3వ రోజుతో సుమారు 120 కుటుంబాలకు ఇంటి ఇంటికి తిరుగుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో 100 రోజుల పాలనలో నెలకొల్పిన అనేకమైన కార్యక్రమాలు,పింఛన్ల పంపిణీ,అన్నా క్యాంటీన్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, తిరుమల తిరుపతి గుడి పై కల్తీ లడ్డు, రానున్న రోజుల్లో మన సత్తెనపల్లి నియోజకవర్గంలోని గ్రామాలలోని ఎస్సీ లకు లబ్ధి చేకూరబోయే పథకాలు మొదలగు వాటిపై కాలనీవాసులకు వివరిస్తూ ముందు రోజుల్లో దీపావళికి పండుగ కు ఆంధ్ర ఆడపడుచులకు బహుమానంగా ఉచితంగా మూడు సిలిండర్ల పథకాన్ని తీసుకురాబోతున్నారని, అదేవిధంగా తల్లికి వందనం అనే పథకం ద్వారా ప్రతి బిడ్డకి ఇవ్వాల్సిన 15 వేలు రాబోయే రోజుల్లో ఇవ్వబోతున్నట్లు ఎస్సీ కాలనీలోని ప్రతి ఇంటికి తిరుగుతూ వారికి పూర్తిగా వివరించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శనగపూల నరసింహారావు.ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ వర్ల శామ్యూల్,సచివాలయ సిబ్బంది రాజారావు,వాలంటీర్స్ గాలి శ్రీనివాసరావు, నగరకంటి బాబు,నేతంగి కిరణ్,దాసరి నాగరాజు, గాలి అచ్చారా, వర్ల నాగభూషణం,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు శనగపూల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్ ఆక్స్ఫర్డ్ విధ్యా సంస్థల వారి కందుకూరు శ్రీ వివేక డిగ్రీ కళాశాల లో ఎన్సిసి క్యాడెడ్స్ ఎంపిక




కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): కందుకూరు శ్రీ వివేక డిగ్రీ కళాశాలలో 34 ఆంధ్ర బెటాలియన్ ఒంగోలు సి.ఓ మోహన్ గారు, ఎస్ ఎం పుష్ప రాజు గారు, పి.ఎస్ స్టాప్ నారాయణ ఇంద్రజిత్ వారి పర్యవేక్షణలో మంగళవారం %చీ.జ.జ% క్యాడేట్స్ ఎంపికలో సుమారు 120 మంది బాల,బాలికలు పాల్గొనగా వారిలో శారీరిక దారుఢ్యము, పరుగు పోటీలు, హైటు, వెయిట్ మొదలగు పరీక్షలను నిర్వహించి.. బాలికలలో 19 మంది, బాలురలో 24 మందిని ఎంపిక చేయటం జరిగింది.ఈ కార్యక్రమములో సి. ఓ మోహన్ గారు మాట్లాడుతూ శ్రీ వివేక డిగ్రీ కళాశాల ఎన్సిసి క్యాడర్స్ అందరూ మంచి క్రమశిక్షణతో వారి కళాశాల తో పాటు 34 ఆంధ్ర బెటాలియన్ ఎన్సిసి ఒంగోలు యూనిట్ కు కూడా మంచి పేరు తీసుకుని రావాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థ ల చైర్మన్ ఉన్నం భాస్కరరావు గారు మాట్లాడుతూ స్థాపించిన మూడు సంవత్సరాల లో ఎన్సిసి క్యాడేట్స్ మంచి క్రమశిక్షణతో 34 ఆంధ్ర బెటాలియన్లు మన కళాశాలకు మంచి పేరు తీసుకుని వచ్చినందుకు గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు డైరెక్టర్స్ జి.బాల భాస్కర రావు,బి.నరేంద్ర బాబు,కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు ఎన్సిసి. ఆఫీసర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మరియు కళాశాల అధ్యాపక ,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరం ఉండండి

## కామయ్యపేట గ్రామంలో అల్లూరి జిల్లా ఎస్పి అమిత్ బార్దర్




స్టేట్ బ్యూరో (శుభోదయం న్యూస్) అల్లూరి జిల్లా హుకుంపేట :హుకుంపేట మండల పరిధిలో ఉన్న మారుమూల ఒడిశా సరిహద్దు కామయ్యపేట గ్రామంలో అల్లూరి జిల్లా ఎస్పి అమిత్ బార్దర్ పర్యటించారు.స్వాతంత్ర సమరయోధుడు మగ్రి కామయ్య విగ్రహాన్ని నివాళులు అర్పించి పూలమాల




వేశారు.ఈ సందర్భంగా ఎస్పీ అమిత్ బార్మాదర్ ట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి హితవు పలికారు.గంజాయి నాటు సారా వల కలిగే అనర్ధాలను గ్రామస్తులకు వివరించారు. యువత ఉన్న చదువు అభ్యసించించాలన్నారు. యువత చదువుతో పాటు క్రీడలో రాణించాలన్నారు.ఆరు సంవత్సరాలు పూర్తి అవుతున్న ఈ గ్రామం మార్పు చెందలేదన్నారు.యువతకు వాలి బాల్ కిట్లు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశామని హుకుంపేట స్థానిక సిఐ సన్యాసి నాయుడు తెలిపారు . ఈకార్యక్రమంలో సర్పంచ్ బెస్, ఎంపీ టిసి, కొర్ర నాగరాజు, పోలీస్ సిబ్బంది పంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న ఎస్ఐ వెంకట్రావు



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గం గుడ్లూరు మండలం నరసాపురం చెక్ పోస్ట్ దగ్గర మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్న గుడ్లూరు పోలీస్ వారు మూడో ఇసుక ట్రాక్టర్లను ఎలాంటి పర్మిషన్ లేకుండా ఇసుక లోడ్ వెళ్తుండగా పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందని గుడ్లూరు ఎస్సై వెంకట్రావు తెలిపారు.

# ఇది మంచి ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం



సత్తెనపల్లి, (శుభోదయం న్యూస్): ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా పరిపాలనలో సాధించిన విజయాలను ప్రజలకు వివరించడానికి పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నియోజకవర్గం, సత్తెనపల్లి రూరల్ మండలం దూల్లిపాళ్ళ గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యుడు కన్నా లక్ష్మి నారాయణ, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త బొర్రా అప్పారావు.సంక్షోభంలోనూ సంక్షేమ అందించిన కూటమి ప్రభుత్వమని,ప్రతినెల ఒకటో తేదీన పెన్షన్లు జీతాలు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదిని, ప్రతి ఇంటికి మేలు చేకూర్చడమే మా ప్రభుత్వం లక్ష్యం అని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ అన్నారు.ప్రజా ప్రభుత్వం 100 రోజుల పాలనలో ప్రజలు నూరు శాతం సంతృప్తిగా ఉన్నారని, ఇది మంచి ప్రభుత్వం అన్నారు.ఇది మంచి ప్రభుత్వమని, ప్రజలు మా కూటమి ప్రభుత్వంపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ప్రమాణ స్వీకారం చేసిన రోజే ముఖ్యమంత్రి మేమంతా పాలకులం కాదు, ప్రజా సేవకులం అని ప్రకటించారు. వందరోజుల పాలనలో అభివృద్ధి-సంక్షేమం చూసి మాది మంచి ప్రభుత్వమని ప్రజలే అంటున్నారు.అధికారం అండగా ఉందనే అహంకారంతో, జగన్ కమీషన్ల కక్కుర్తితో కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి సన్నిధిలో కల్తీ పనులు చేశాడు. అడ్డంగా దొరికిపోయేసరికి ఫేక్ జగన్ తన ఫేక్ ముఠాలను దించి తప్పుడు సమాచారం సోషల్ మీడియాలో వ్యాప్తి చేస్తున్నాడు.మీ పాపం పండింది జగన్.శ్రీవారి జోలికి వెళ్లావు, చేయకూడని పనులన్నీ చేశావు, ఇప్పటికే నీకు ప్రజా కోర్టులో శిక్ష పడింది. ఇక న్యాయస్థానం, దేవుడి కోర్టులో శిక్షలకు రెడీగా ఉండు అన్నారు.ఈ కార్యక్రమం లో వివిధ హొదాల్లో వున్నా ప్రభుత్వ అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గూడ్స్ రైలు ఢీకొని వ్యక్తి మృతి..



తుగ్గలి, సెప్టెంబర్ 24, (శుభోదయం న్యూస్):తుగ్గలి రాంపల్లి పరిధిలోని గూడ్స్ రైలు ఢీకొని తుగ్గలి మండలం రాంపల్లికి చెందిన గుజ్జుల సుంకన్న (65) మంగళవారం మృతి చెందారు.ఈయన వయసు 65 సంవత్సరాలు కలదు ఈయనకు ఇద్దరు కుమారులు ఇద్దరు కూతుర్లు కలరు.గతంలోనే భార్య చనిపోయినది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు డోన్ రైల్వే పోలీసులుతెలిపారు.

## కొండ ముసుసుపాలెం వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి - సిపిఐ డిమాండ్



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్)నేషనల్ హైవే నిర్మాణంలో భాగంగా కందుకూరు నుండి గుడ్లూరు వెళ్లే రహదారిలో కొండ ముసుసుపాలెం వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పోకూరు మాలకొండయ్య అన్నారు. మంగళవారం కందుకూరు సిపిఐ సమితి ఆధ్వర్యంలో కొండముదుసుపాలెం నేషనల్ హైవే వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాలకొండయ్య మాట్లాడుతూ కందుకూరు నుండి కావలికి వెళ్లే రహదారిలో అనేక గ్రామాలు ఉన్నాయని ఆ గ్రామాలకు సంబంధించిన ప్రతి ఒక్కరూ ఏదో ఒక చిన్న పనిపై ఆ రహదారిలోనే కందుకూరికి వస్తుంటారని వారితో పాటు ఆర్టీసీ బస్సులు తదితర వాహనాలు తిరుగుతుంటాయని అటువంటి సందర్భంలో అక్కడ ఏర్పాటు చేస్తున్న నేషనల్ హైవే లో భాగంగా కొండముదుసు పాలెం సమీపంలో బ్రిడ్జి నిర్మాణం చేపడితే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఆయన అన్నారు. వాహనాలతో పాటు అక్కడ రైతులకు సంబంధించిన పొలాలు ఉన్నాయని, రైతులు కూడా వారి పొలాలకు ఎప్పుడు వెళ్తుంటారని, వెళ్లే సమయంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా నివారించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన అన్నారు. బ్రిడ్జి నిర్మాణం లేకపోతే రానున్న రోజుల్లో ప్రమాదాలు ఎక్కువ జరిగే అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. అక్కడ బ్రిడ్జి నిర్మాణం చేయడం లేదని సంబంధిత అధికారులు కేంద్రానికి పంపించడం జరిగిందని దానిని కేంద్రం పునరాలోచించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని వారు అన్నారు. బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోతే భవిష్యత్తులో రైతులను కలుపుకొని ఉద్యమ కార్యాచరణ రూపొందించుకొని పోరాటం చేయటం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై ఆనందమోహన్, సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు షేక్ హుస్సేన్, సిపిఐ నాయకులు గౌడ పేరు రాము, యువజన నాయకులు హరిబాబు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ గా ఎన్నికైన షేక్ అబ్దుల్ అజీజ్




కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ గా ఎన్నికైనా తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ ని నెల్లూరు లో పార్టీ కార్యాలయం నందు కందుకూరు నియోజకవర్గం రాష్ట్ర అధికార ప్రతినిధి ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రఫీ కలిసి బొకే అందజేసి శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా షేక్ రఫీ మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు నేనున్నాను అంటూ ముందుకు వచ్చి నెల్లూరు జిల్లా అధ్యక్ష పదవిని చేతబట్టి పార్టీని అట్టడుగు స్థాయి నుండి ఘనమైన మెజార్టీతో ఎక్కువ స్థానాలు గెలిచే వరకు కష్టపడి తీసుకువెళ్లిన ఘనత అబ్దుల్ అజీజ్ ఎన్నికల సమయంలో తన అవకాశాలను కూడా త్యాగం చేసి నెల్లూరు జిల్లాలో పార్టీకి ఇంతటి ఘనవిజయాన్ని సాధించిపెట్టిన మా అన్న అబ్దుల్ అజీజ్ కి గౌరవప్రదమైన రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ పదవి ఇచ్చి సత్కరించిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశాడు.

## అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ..



విజయవాడ:(శుభోదయం న్యూస్ ):ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ మంగళవారం ఉదయం ఇంద్రకీలాద్రి చేరుకొని కనకదుర్గ అమ్మవారి దర్శనం చేసుకొన్నారు.తోలుత అమ్మవారి ఆలయ మెట్లను శుభ్రపరిచి, మెట్ల పూజ చేశారు. అనంతరం అమ్మవారి దర్శనంనకు విచ్చేసిన



ఆయనకు రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ సత్యనారాయణ, ఐఏఎస్ , ఆలయ ఈవో కె ఎస్ రామరావు ఆలయ మర్యాద తో స్వాగత పలికారు.ఆలయ వేదపండితులు పూర్ణకుంభం, వేదమంత్రోచ్చారాణలతో అంతరాలయం తోడ్కొని వెళ్లారు.ఆలయంలో ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మవారి ఆశీర్వచనం కల్పించి, శేషవస్త్రం, ప్రసాదాలను దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు ఆలయ ఈవో అందజేశారు.అనంతరం గౌరవ ఉప ముఖ్యమంత్రి వర్యులు మీడియానుద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గౌరవ ఉప ముఖ్యమంత్రి వర్యులతో పాటుగా ఎంపీ లు కేశినేని శివనాథ్ (చిన్ని), బాలశౌరి , ఎం ఎల్ సి హరి ప్రసాద్ మరియు ఇతరులు ఉన్నారు.

## మేము తప్పు చేసినట్లు నిరూపిస్తే పవన్ బూట్లు తుడుస్తాం అంబటి రాంబాబు



స్టేట్ బ్యూరో (శుభోదయం న్యూస్)తిరుమల లడ్డూ అపవిత్రం అయిందని ఆంజనేయస్వామిపై%ు% ప్రమాణం చేసి చెప్పగలరా అని కూటమి ప్రభుత్వాన్ని అంబటి రాంబాబు ప్రశ్నించారు. 'తండ్రి చనిపోతే తలనీలాలు ఇవ్వని చంద్రబాబు హిందూధర్మం గురించి మాట్లాడటం దారుణం. పెద్ద ఆరోపణ చేసి దానిని నిరూపించలేకపోతున్నారుమేము తప్పు చేసినట్లు నిరూపిస్తే పవన్ బూట్లు తుడుస్తాం. ఆయనెందుకు ప్రాయశ్చిత్త దీక్ష చేస్తున్నారు? తప్పు చేసిన వాళ్లే కదా చేయాలి' అని అన్నారు.

## కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే సుజన చౌదరి ఆర్ధిక సాయం



విజయవాడ (శుభోదయం న్యూస్ )పశ్చిమ రిపోర్టర్ : నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ సుజన చౌదరి ఆదేశాలతో 52 వ డివిజన్ పరిధిలో అనారోగ్యంతో మరణించిన విజ్జి తిరునాద్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది, కూటమి నాయకులతో కలిసి మంగళవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. నిరుపేద అయినటువంటి విజ్జి తిరునాధ్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయాలని 52 వ డివిజన్ బిజెపి నాయకులు దొడ్ల రాజా సుజనా దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే ఆర్థిక సాయం అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది మంగళవారం రూ పదివేలను అందజేశారు. కార్యకర్తలకు ఎన్డీఏ కూటమి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే సుజనాకు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బాధ్యతలు చేపట్టిన ఎస్సై గోపీ ని మర్యాదపరంగా కలిసిన టిడిపి జనసేన నాయకులు




తనకల్లు (శుభోదయం న్యూస్ ):తనకల్లు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన గోపిని మంగళవారం జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణం, వాల్మీకి అధ్యక్షుడు అశోక్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట తెలుగు యువత ప్రధాన కార్యదర్శులు పులి మహేష్, పులిబిడ్డ నరసింహులు ,ఎస్టి నాయకులు రూపుల నాయక్ సోషల్ మీడియా కన్వీనర్ వేణు దిలీప్ దాబా నారీ ఎస్సీ నాయకులు ఓబులేసు జనసేన మండల ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ మైనార్టీ అర్షద్ ఉన్నారు.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలలో సత్తా చాటిన శారద స్కూల్ విద్యార్థులు



తనకల్లు, (శుభోదయం న్యూస్): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలలో శ్రీ శారద విద్యా మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు తమ సత్తా చాటారు. నిర్వహించిన పోటీలలో రన్నింగ్ లో మనోజ్ రెడ్డి, శ్రీకాంత్, చర్విత్, జా వెలెన్ త్రోలో సంధ్య సాయి హై జంపులో మిథున్ , డిస్క్ త్రో లో సఫియా, కేతన, షాట్ పుట్ లో బృందారెడ్డి , లీలా సాయి, 400 మీటర్ల రన్నింగ్ లో అయేషా మొదటి స్థానంలో గెలిచారు. గెలిచిన క్రీడాకారులను కరస్పాండెంట్ సనత్ కుమార్ అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సిద్ధారెడ్డి మాట్లాడుతూ మా విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడలలో కూడా రాణిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మొలకలచెరువు ఎంఈఓలు, మరియు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు నజీర్ మరియు మురళి , ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ పాల్గొన్నారు.

## సత్తన్న సేన ఆధ్వర్యంలో గర్భవతులకు పౌష్టికాహారం పంపిణీ



తనకల్లు, ( శుభోదయం న్యూస్): శ్రీ సత్యసాయి జిల్లా తనకల్ మండలం కొక్కంటి క్రాస్ "సత్యన్న సేన " సభ్యుల అధ్వర్యంలో ఈరోజు ఆరుగురు గర్భిణీ స్త్రీలకు ఆరు రకాల పౌస్టిక ఆహారాన్ని అందజేయడం జరిగింది.కరోనా సమయంలో.ఆ తరువాత కూడా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ దానికి కొనసాగింపుగా వీరికి ప్రతి నెలా అమృత పౌస్టిక ఆహారాన్ని డెలివరీ అయ్యేవరకు అందజేయడం జరుగుతుంది. ప్రతి నెలా మా ప్రాంతంలో ఉన్న నిరుపేద గర్భవతులకు నెలలు నిండేవరకు సత్యన్న సేన ఆధ్వర్యంలో పౌస్టికాహారం అందజేయడం జరుగుతుందని సత్తన్న సేన సభ్యులు సంకు వెంకటరమణ, బాగేపల్లి అశోక్, విశ్వనాథ్ తెలిపారు.ఈ కార్యక్రమానికి స్ఫూర్తి ప్రధాత అయిన గౌ శ్రీ సత్యకుమార్ యాదవ్ కి గర్భిణీ స్త్రీలు మరియు సత్యన్న సేన సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## తుక్కులూరు ఘటనపై కఠినంగా వ్యవహరిస్తాం: సీఐ.




స్టేట్ బ్యూరో( శుభోదయం న్యూస్):ఏలూరు జిల్లా నూజివీడు మండలం తుక్కులూరులో ఓ వ్యక్తినీ తాళ్లతో కట్టేసి దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడిపై రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ స్పందించారు. నూజివీడులో అచ్చి నాగరాజు అనే వ్యక్తిని సురేశ్ మరో వ్యక్తిని బూతులు తిట్టడంతో ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు చెప్పారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి దర్యాప్తు కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు....

## నేడు బాలసముద్రంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

తనకల్లు, (శుభోదయం న్యూస్): తెలుగుదేశం పార్టీ జనసేన, బీజేపీ కుటుంబ సభ్యులకు కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు, కందికుంట వెంకటప్రసాద్ మేరకు 25/09/2024వ తేదీన బుధవారం ఉదయం 10.00 గంటలకు"ఇది మంచి ప్రభుత్వం "కార్యక్రమం లో భాగంగా బాలసముద్రం (సచివాలయం) శివాలయం దగ్గర గ్రామసభ ఉంటుంది. ఈ సభలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొంటారు .కావున అధికారులు, అనధికారులు తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ, ,మైనార్టీ సెల్, తెలుగుయువత, తెలుగు రైతు, తెలుగు మహిళ, అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు,యూనిట్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లు, సర్పంచ్ లు, మాజీ సర్పంచులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం



దోమ, (శుభోదయం న్యూస్):దోమ మండల పరిధిలో ని అయినాపూర్ గ్రామంలో చాకలి రామమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. అయినాపూర్ మాజీ సర్పంచ్ ఈడిగి యాదమ్మ జ్ఞాపకార్థం అయినాపూర్ గ్రామ సమాజ సేవకులు అయినటువంటి భాస్కర్ గౌడ్, అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఈడిగి రవికుమార్ గౌడ్, గుడ్ల రాములు, చాకలి అంజిలయ్య, చాకలి శ్రీనివాస్, చాకలి వేణు, చాకలి వెంకటయ్య, చాకలి సాయిలు, చాకలి బాబు, చాకలి రామచంద్రయ్య , మంగలి బిచ్చన్న, బైంయిండ్ల నరిసిములు, బొర్రా మొగులయ్య , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సభకి..రేషన్ డీలర్ లు



పాపన్నపేట, (శుభోదయం న్యూస్) : సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరువులోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్లో మంగళవారం నిర్వహించిన రాష్ట్ర సభకి మండల రేషన్ డీలర్లు తరలివెళ్లారు.డీలర్ల గౌరవ వేతనం రూ.




5.000 ,కమిషన్ రూ.300 ఇవ్వాలని రేవంత్ ప్రభుత్వాన్ని వారు కోరారు.ఈసభకు ముఖ్య అతిథిగా అల్ ఇండియా అధ్యక్షులు మురళి,రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు,డీలర్ల గౌరవ రాష్ట్ర అధ్యక్షుడు,పఠాన్ చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విచ్చేసి మాట్లాడారు.డీలర్ల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారిస్తామని పేర్కొన్నారు.ఇందులో భాగంగా మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్ పాపన్నపేట మండల అధ్యక్షుడు అర్కేల శ్రీనివాస్,రాజ్ కుమార్,దశరథ్,నవీన్ గౌడ్,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల సమైక్య (ఐకెపి) కార్యాలయంలో మహిళా హక్కులు, చట్టాల, గురించి అవగాహన



తాడ్వాయి, (శుభోదయం న్యూస్ ): మండలంలోని (ఐకెపి) మండల సమైక్య కార్యాలయంలో మంగళవారం మండల అధ్యక్షురాలు శ్రీమతి యశోద అధ్యక్షతన మహిళ హక్కులు,, చట్టాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం



జరిగినది. ఇట్టి కార్యక్రమానికి సమాచార హక్కుచట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఏ సలీం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు కొత్త చట్టాల గురించి అవగాహన కల్పించారు. మరియు గృహహింస చట్టం, వరకట్నం వేధింపులు, అత్యాచారాలు మానభంగాలు షీ టీం, మొదలగు చట్టాల గురించి కూడా వివరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు మోనా బాయ్ మరియు ప్రధాన కార్యదర్శి రావానీలా, సంయుక్త కార్యదర్శి నర్సవ్వ, కోశాధికారి సుజాత, వివిధ గ్రామాల మహిళ సంఘాల అధ్యక్షరాలు కార్యదర్శులు సిసి రమేష్, గంగారెడ్డి, తిరుపతి సహ చట్ట పరిరక్షణ కమిటీ జిల్లా మహిళా కార్యదర్శి ఎస్ జమున,పట్టణ మహిళ కార్యదర్శి సాయిరా భాను, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది




విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):గాజువాక నియోజకవర్గం పెదగంట్యాడ మండలం 77వ వార్డు పరిధిలో గల కేవిన్ పాలెం మరియు దేవాడ గ్రామాల్లో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది అనే కార్యక్రమం నిర్వహించడమైనది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కేవిన్ పాలెం గ్రామంలో గల ఇందల కాలనీ మరియు దేవాడ గ్రామంలోవ్యవసాయ పంట పొలాలను సందర్శించి గ్రామంలో ఉండే రైతులతో వ్యవసాయాధికారిణి శశికళ , దేవాడ పశు వైద్యాధికారి సురేష్ మరియు ఇతర గ్రామ నాయకులు ,రైతులతో పాటు పరిశీలించి, చీడపీడలను, పోషక లోపాలను గమనించి తదనుగుణంగా సూచనలు చేయడమైనది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వ్యవసాయ మరియు అనుబంధ శాఖలలోని వివిధ పథకాలను వివరించారు.ఈ ఖరీఫ్ సీజన్లో ప్రతి రైతు పొలంలో వేసిన పంటలను ఈ-.పంట ద్వారా నమోదు పూర్తి చేసి, ఆయా రైతులకు ఈకేవైసీ చేయడం ద్వారా ఉచిత పంటల భీమా పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా ప్రభుత్వం రాయితీపై అందించబోయే డ్రోన్ లను అర్హులైన రైతులు తీసుకొని ఎరువులు మరియు పురుగు మందులు తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో పిచికారి చేయడం ద్వారా పంట పెట్టుబడులు తగ్గించుకోవడంతో పాటు, మెరుగైన దిగుబడులు పొందవచ్చునని తెలియజేశారు.పశు సంవర్ధక శాఖ ద్వారా పాడిపశువులకు షెడ్లు నిర్మాణానికి ఉపాధి హామీ పథకం ద్వారా 90% రాయితీ అందించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కేవిన్ పాలెం సచివాలయ సంక్షేమ కార్యదర్శి చిరికి పెద్ది నాయుడు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయ క్షేత్రాల్లో నీటి నిల్వ కుంటలు, పంట పొలాలకు చీడ పీడలు నివారణ కొరకు స్ప్రేయింగ్ యంత్రాలను సబ్సిడీ ద్వారా ప్రభుత్వం అందిస్తుంది కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించుటకు సులభం అవుతుంది అని రైతులు కు తెలియజేశారు.

## రక్తదానం - ప్రాణదానం వంటిది, ప్రజా శ్రేయస్సుకు బీజేపి ఎల్లపుడు ముందుంటుంది



ఎల్లారెడ్డి (శుభోదయం న్యూస్ ):-ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధాని నరేంద్ర మోడీ గారి పుట్టినరోజు సందర్భంగా బిజెపి ఎల్లారెడ్డి మండల శాఖ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పలువురు యువకులు రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులూ బాణాల లక్ష్మారెడ్డి, దేవేందర్, జిల్లా ప్రధానకార్యదర్శి రవీందర్ రావు, బాలకిషన్, మండల అధ్యక్షులు నర్సింలు, ప్రధాన కార్యదర్శి నరేష్, సీనియర్ నాయకులు సంగారెడ్డి, ప్యాలల రాములు,సాయిరెడ్డి,ఎస్ ఎన్ రెడ్డి, లక్ష్మరెడ్డీ యువ నాయకులు రాములు, గణేష్, పండరి నాయకురాలు సుజాత లింగంపేట్, గోపాల్ పేట్ మండల అధ్యక్షులు ప్రధానకార్యదర్శులు మండల జిల్లా నాయకులూ పాల్గొనడం జరిగింది. అనంతరం ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని కాలని వాసులకు డెంగ్యూ వైరస్ సోకి ఆసుపత్రి పాలు అయిన రోగులకు పరామర్శించి పండ్లు పంపిణీ చేయడం జరిగింది రాబోయే రోజుల్లో ప్రజాసమస్యలపై బిజెపి పోరాడుతుంది పట్టణంలో ప్రతి కాలనిలో తిరిగి అధికారుల దృష్టికి తీసుకెళ్తం అని ఎవరు అధైర్య పడకుండా మంచి చికిత్సపొందాలని సూచించారు..

## లింగసముద్రం పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ కి సన్మానం

### రఘును సత్కరించిన ఎస్ఐ సుభాని, సిబ్బంది



లింగసముద్రం మండలం, (శుభోదయం న్యూస్): లింగసముద్రం పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా కలిగిరి పోలీస్ స్టేషన్ కు బదిలీ అయిన నూకసాని రఘును ఎస్సై మహమ్మద్ సుభాని ఘనంగా సత్కరించారు. మంగళవారం పోలీస్ స్టేషన్ లో జరిగిన కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ తక్కువ సమయంలోనే మంచి పేరును రఘు తెచ్చుకున్నారని అన్నారు.పోలీస్ స్టేషన్లో అందరితో కలిసి మెలిసి ఉండే రఘు బదిలీపై వెళ్లడం కొంత ఇబ్బంది కలిగించిన ఉద్యోగ జీవితంలో ఇవి సహజంగా జరుగుతాయని అన్నారు. అనంతరం రఘును శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గాదేవి నవరాత్రి రాట ఉడుపు.... ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్




విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో గవర వీధిలో శ్రీ దుర్గా గౌరీ యూత్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా రాటవుడుపు కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, 87 వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ అమ్మవారి కృపా కటాక్షాలు అందరికీ ఉండాలని కోరారు. ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని అభిలాషించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది దుర్గాదేవి మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు



కమిటీ సభ్యులు చేస్తున్న ప్రయత్నాలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు రాజన్ రాజు, సెక్రెటరీ సత్తిబాబు, జిల్లా నాయకులు కర్రి కన్నారావు, సీనియర్ నాయకులు గెద్దాడ రాంబాబు, పోతల కృష్ణ, కానక సత్యం,కళ్యాణ్ చక్రవర్తి,కోటి, భాస్కర్, శ్రీ దుర్గా గౌరీ యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కౌన్సిల్ సమావేశంలో కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ లో జరిగిన సమావేశం లో గౌరవ కమిషనర్, మేయర్ మరియు కా కోర్పొరేటర్లు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశం అనంతరం రాష్ట్ర కార్యదర్శి 87వ వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాథం(జగన్) వార్డులో ప్రధాన రహదారి, సిద్ధార్థ నగర్ కళింగ వీధి మధ్యలో ఉన్న 4: 30 సెంట్లు స్థలంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ మరియు సిద్ధార్థ నగర్ నుండి అప్పికొండ కాపు వీధి వరకు.ప్రధాన కాలువ నిర్మాణం చేయుటకు. ఎన్టీఆర్ నగర్ నుండి శ్రీ నిలయం వరకు శ్రీ నిలయం 90 ప్లాట్ నుంచి ముస్లిం వీధి వరకు ప్రధాన కాలువ నిర్మాణమునకు వార్డులో మిగిలి పనులు (బ్యాలెన్స్ వర్క్స్ కమ్యూనిటీ హాల్స్ సీసీ రోడ్లు బీటీ రోడ్లు సిసీ కాలవలు సీసీ కాలువర్టు సుమారు 35 పనులు వరకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## జనసేన సెంట్రల్ నియోజకవర్గం సమన్వయకర్త బొలిశెట్టి వంశీకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



స్టేట్ బ్యూరో (శుభోదయం న్యూస్) విజయవాడ :ఎన్టీఆర్ జిల్లాబీతిరుమల లడ్డూ కల్తీ ఘటనను నిరసిస్తూ జనసేన పార్టీ అధ్యక్షులు, గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ 11 రోజుల పాటు ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. శ్రీ పవన్ కళ్యాణ్ చేపట్టిన దీక్షకు మద్దతుగాగౌరవ మంత్రివర్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ , శాసనమండలి సభ్యులు , శ్రీ పిడుగు హరిప్రసాద్ ఆదేశాల మేరకు జనసేన సెంట్రల్ నియోజకవర్గం సమన్వయకర్త బొలిశెట్టి వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఉదయం 11.00 గంటలకు శారద కాలేజీ పక్కన రామకోటి మైదానంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించినారు.బొలిశెట్టి వంశీకృష్ణ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వైఖరి అవలంబించటం వల్ల హిందువుల మనోభావాలు దెబ్బ తినడం జరిగింది. వెంటనే సిబిఐ ద్వారా దర్యాప్తు చేసి దోషులు ఎంత పెద్ద వాళ్ళనైనా శిక్షించాలని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ రెడ్డి ని టిటిడి బోర్డు మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి గారిని టిటిడి ఈవో ధర్మారెడ్డి ని అరెస్టు చేసి విచారించాలని ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారిని ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ని కోరుతున్నాను.ఈ కార్యక్రమంలో36వ స్థానిక డివిజన్ అధ్యక్షుడు యాంపాటి ప్రభు ,నగర ఉపాధ్యక్షుడు కామెళ్ళ సోమనాదం , నగర ప్రధాన కార్యదర్శి దాకమర్రి నాగేష్ , జనసేన నాయకులు లకనం శ్యాం ప్రసాద్ సోడిశెట్టి కృష్ణ ప్రసాద్ , డివిజన్ అధ్యక్షులు దాసరి నాగరాజు , నల్లారి సాయినాగు , పైలా ప్రకాష్ ,కటికి రాకేష్ నాథ్ , పోకల సురేంద్ర బాబు ,ధార్మిక కమిటీ సభ్యులు పసుపులేటి విజయలక్ష్మి శానంపూడి శిరీష , హిందూ ధర్మం పరిరక్షణ నుంచి విరుబొట్ల అరుణ్ కుమార్ శర్మ ,సిద్ధిక్ , పోలాకి శ్రీనివాస్ , వాస అనిల్ , పప్పుల హరి , సాసపల్లి శంకర్ సిరిపురపు నాయుడు ,క్రాంతి కుమార్ , సుధాకర్ , గిలక ప్రవీణ్ సాయి వీ రుద్ర తేజ అస్మా ఊరుబండి శ్రీనివాస్ ,లక్ష్మి సాగర్ , కరీమా , కుమారి , శ్రావణి , విజయ కుమారి, శాంతి కుమారి ,రోజా సత్తి పండు జనసేన నాయకులు వీర మహిళలలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):ఉలవపాడు మండల పరిధిలోని రామాయపట్నంలో మంగళవారం సాయంత్రం ఉలవపాడు ఎస్ ఐ కె .అంకమ్మ తమ సిబ్బందితో బెల్టుషాపుపై దాడులు నిర్వహించి జమ్మూ కిరణ్ అనే నిందితుడుని అరెస్టు చేసి 54 క్వార్టర్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీలో ఎస్ ఐ కె .అంకమ్మ తోటి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహ ప్రారంభోత్సవం లో వర్గ పోరు




రామగుండం: సెప్టెంబర్24,(శుభోదయం న్యూస్) తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాట్లు, ప్రారంభోత్సవానికి రాజకీయరంగు అడ్డు వచ్చింది. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో కోర్టు చౌరస్తాలోని చాకలి ఐలమ్మ వారసులు అధిక సంఖ్యలో నివసిస్తున్నారు. ఒక వర్గం నాయకత్వంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని, నిర్మాణాన్ని ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని గోదావరిఖని కోర్టు చౌరస్తాలో ఏర్పాటు చేశారు. విగ్రహ ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేసుకోగానే మరో వర్గం వారు ఇప్పుడున్న రజక సంఘం నాయకులు రాజకీయ ఒత్తిడితో రెండు వర్గాలు పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదు ర్కొని ముందు తరాల వారికి చాకలి ఐలమ్మ పోరాట పటిమను, గొప్పతనాన్ని వివరించుటకు ఏర్పాటు చేశారు. అప్పుడున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్. కానీ ప్రభుత్వాలు మారడంతో మరో వర్గం వారు పైసా పెట్టుబడి లేక వారి శ్రమ లేకున్నా ప్రారంభోత్సవం చేసేందుకు ఏర్పాట్లు చెయ్యాలని అంటున్నారు. కానీ ఆ విగ్రహ నిలిపిన పెద్దపెల్లి జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ మాజీ శాసనసభ్యులు. కోరుకంటి చంద్రన్న . పెద్దపెల్లి జిల్లా వ్యవస్థాపకులు టి ఆర్ ఆర్ ఎస్ రాష్ట్ర వ్యవస్థాపకులు ప్రజలు కుల సంఘాలు మరియు పార్టీలకు అతీతంగా కులాలకు అతీతంగా అందరిని కలుపుకొని చేసుకోకపోవడం బాధ వ్యక్తం చేస్తున్నారు రామగుండం రజక ప్రజలు.అలా కాకుండా ఇప్పుడున్న పార్టీ



నాయకులు చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ చేద్దామనడం బాధగా ఉంటదని ఆ పెట్టిన విగ్రహ కమిటీ వ్యవస్థాపకులు అందరూ బాధ వ్యక్తం చేస్తున్నారు కానీ ఆ విగ్రహం పెట్టినవారిని 12 మందిని కల్పకోపోవడం. ప్రజలకే హీనంగా కనబడే లాగా ప్రవర్తిస్తున్న. ఇప్పుడున్న ఓ పార్టీ రజకులు ఒకే పార్టీకి చెందేలాగా ఇవాళ ఓపెనింగ్ చేస్తామని కొంతమంది అనడం చాలా బాధాకరంగా ఉందని. డబ్బులు పెట్టి విగ్రహం నిర్మించింది ఒకరు కానీ ఇప్పుడున్న ఓ పార్టీ మరో వర్గం రజకులు విగ్రహం పెట్టినవారికి పేరు రావద్దని నీచ రాజకీయం చేయడం. భవిష్యత్ తరాల్లో కుల ఆత్మగౌరవాలను గంగలో కలిపేలాగా చేసేది ఆ పార్టీ నాయకుల అని భావించాల్సి వస్తుంది.. ఆ చాకలి ఐలమ్మకు ఇక్కడున్న సంఘం అని చెప్పుకునే తిరిగేవాళ్లు ఎవరు ఒక్క రూపాయి పెట్టుబడి లేదు.. భవిష్యత్ తరాల్లో ఇలాంటి దుర్ఘటనలకు పాల్గొన్న వారిని ఎవరు దగ్గరికి తీసుకొరని నాయకులు అనుకుంటున్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను అదుపులోకి తీసుకున్న ఎస్సై మహబూబ్ సుభాని



లింగసముద్రం మండలం, (శుభోదయం న్యూస్): తెల్లవారుజామున 3 గంటల సమయంలో లింగసముద్రం పోలీస్ స్టేషన్ ఎస్సై షేక్ మహబూబ్ సుభానికి రాబడిన సమాచారం మేరకు అన్ని బోయినపల్లి మన్నేరు వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లు ను ఎస్సై తన సిబ్బంది సహాయంతో అన్ని బోయినపల్లి గ్రామ శివారులో అదుపులోకి తీసుకుని సదరు ముగ్గురు ట్రాక్టర్ డ్రైవర్ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సీసీ కెమెరాల కోసం విరాళాలు



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):కందుకూరు పట్టణంలో సీసీ కెమెరాల కోసం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు గారికి బంగారు షాప్ యజమానులు విరాళాలు అందజేశారు. వి.పి.జి జ్యువెలర్స్ యజమాని వేముల సుకుమార్ గుప్తా రూ 50,000/-లు, శ్రీ సత్యసాయి జువెలర్స్ యజమాని కాకుమాని ప్రవీణ్ కుమార్ రూ 25000/-లు, వెంకటకృష్ణ జ్యువెలర్స్ యజమాని ఆరికట్ల ప్రసాద్ రూ10,000/-లు, శ్రీ శ్రీనివాస సిల్వర్ ప్యాలెస్ యజమాని చీదెండ్ల శ్రీనివాసులు అండ్ బ్రదర్స్ రూ 10,000/-లు సీసీ కెమెరాలు కోసం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు గారి చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు ఎంతో కీలకమని అన్నారు. అటువంటి సీసీ కెమెరాలు పట్టణంలో కొన్ని రిపేరుకు వచ్చాయని, వాటి స్థానంలో కొత్త సీసీ కెమెరాలు, పట్టణ శివారు ప్రాంతంలో మరికొన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందుకు వచ్చిన బంగారు షాపు యజమానులను ఎమ్మెల్యే గారు అభినందించారు.

## పశు వైద్య మొబైల్ వ్యాన్ వినియోగించుకోవాల్సిందిగా కోరిన డాక్టర్ శ్రీకాంత్



లింగసముద్రం మండలం, (శుభోదయం న్యూస్) : మండలంలోని తిమ్మారెడ్డి పాలెం గ్రామానికి చెందిన నల్లబోలు రాంబాబుకు చెందిన 9 నెలలు గర్భంతో ఉన్న గేదె ఒకసారిగా మేతమేయకుండా అనారోగ్యానికి గురి కావడంతో రాంబాబు మండల పశువైద్యాధికారి శ్రీకాంత్ కు సమాచారం ఇవ్వడం జరిగింది దీంతో ఆయన వెంటనే స్పందించి గేదెను పరీక్షించారు. గర్భాశయం మెలికి పడిందని నిర్ధారించారు.వెంటనే పశువైద్యాధికారి 1962 నెంబర్ కి ఫోన్ చేసి విషయాన్ని తెలియజేశారు.దీంతో జిల్లా పశువైద్యశాలకు గేదెను తరలించి అక్కడ మెరుగైన వైద్యం చేసి తిరిగి మొబైల్ వ్యాన్ లో తిమ్మారెడ్డిపాలెం గ్రామానికి సురక్షితంగా తీసుకొచ్చారు.1962 మొబైల్ సేవలు ఎంతో ఉపయోగపడ్డాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.గేదెకు బాగోలేదని చెప్పిన వెంటనే సకాలంలో స్పందించిన పశువైద్యాధికారి శ్రీకాంత్ కు రాంబాబు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా మొబైల్ వాన్ డాక్టర్ వాసంతి,అభిషేక్,వెటర్నరీ అసిస్టెంట్ వినోద్ తదితరులకు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ 1962 మొబైల్ వ్యాన్ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. మొబైల్ వ్యాన్లో మెరుగైన వైద్య పరికరాలతో పాటు మంచి వైద్యాన్ని పశువులకు అందించడం జరుగుతుందని వివరించారు. మొబైల్ వ్యాన్ ఉండడంవల్ల నేరుగా గ్రామంలోని ఇంటి వద్దకు వచ్చి వైద్యం అందించడం జరుగుతుందని ఇలాంటి అవకాశాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు.c

## స్కందపురి (కందుకూరు)జర్నలిస్టు సంఘం ఎన్నిక

### అధ్యక్ష కార్యదర్శులుగా మాధవరావు, ఆది నారాయణ







కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):(కందుకూరు) జర్నలిస్టు సంఘ నూతన కమిటీ ఎన్నిక మంగళవారం జరిగింది. స్థానిక వెంగమాంబ కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో నియోజవర్గ జర్నలిస్టు సంఘ గౌరవ అధ్యక్షులుగా గౌడపేరు రాము , అధ్యక్షులుగా ఉప్పుటూరి మాధవరావు, ప్రధాన కార్యదర్శిగా గుర్రం ఆదినారాయణ, ఉపాధ్యక్షులుగా నాగభూషణం, సంయుక్త కార్యదర్శిగా హుస్సేన్, కోశాధికారిగా కాకుమాను మాధవరావు,కార్యవర్గ సభ్యులుగా ధర్మయ్య, బోయాళ్ల మురళి, సుదర్శి నాగేశ్వరరావు, కంచర్ల మల్లికార్జున ,కంచర్ల మాల్యాద్రి, రమణయ్య, బి ప్రసాద్, కె హరిబాబు, చంద్ర, దాసరి శివ ,బాబురావు మరి కొంతమందిని ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతన అధ్యక్ష ,కార్యదర్శులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

# సోనియాపై కంగనా ఆరోపణలు.. నిరూపించాలని బీజేపీ ఎంపీకి కాంగ్రెస్ సవాల్



ఢిల్లీ :హిమాచల్ ప్రభుత్వం, సోనియా గాంధీపై బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ చేసిన ఆరోపణలపై కాంగ్రెస్ తీవ్రంగా మండిపడింది. విపత్తు సాయం కోసం ఉద్దేశించిన నిధులను హిమాచల్ ప్రభుత్వం.. వాటిని సోనియా గాంధీకి అక్రమంగా బదిలీ చేసినట్లు కంగన చేసిన ఆరోపణలను నిరూపించాలని సవాల్ విసిరింది. లేని పక్షంలో ఆమెపై పరువునష్టం కేసు నమోదు చేస్తామని హెచ్చరించింది. ఈ మేరకు హిమాచల్ ప్రదేశ్ మంత్రి విక్రమాదిత్య సింగ్ సోమవారం విలేకరులతో మాట్లాడుతూ.. కంగనా రనౌత్ తన ఆరోపణలను ఉపసంహరించుకోవాలని లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. 'కంగన తన ప్రకటనను ఉపసంహరించుకోకపోతే.. మేం పరువు నష్టం దావా వేస్తాం. ఆమె ఆధారాలతో అలాంటి ప్రకటన చేసింది? సోనియా గాంధీ లాంటి నాయకురాలిపై ఆమె అలాంటి ప్రకటన చేయడం చాలా దురదృష్టకరం. కేంద్రం నుంచి వచ్చే నిధులు లేదా రాష్ట్ర అభివృద్ధికి కేటాయించిన నిధులు సోనియా గాంధీకి ఇస్తున్నారని చెప్పడం కంటే పెద్ద మూర?పు ప్రకటన మరొకటి ఉండదు. ఒక్క రూపాయి అయినా దారి మళ్లినట్లు రుజువు చేయాలి. లేదంటే నిరాధారమైన ఆరోపణలు చేసినందుకు కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి క్షమాపణ చెప్పాలి. లేకుంటే ఆమెపై కాంగ్రెస్ పరువునష్టం కేసు పెడుతుంది' అని తెలిపారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఖజానాను ఖాళీ చేశాయన్న విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు కంగనా రనౌత్. హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం అప్పులు చేసి మరి సోనియా గాంధీకి నిధులు బదిలీ చేసినట్లు ఆరోపించారు. దీనివల్ల రాష్ట్ర ఖజానాకు గండి పడిందని అన్నారు. 'కేంద్రం విపత్తు నిధులు ఇస్తే, అది సీఎం రిలీఫ్ ఫండ్‌కు వెళుతుంది. అయితే హిమాచల్‌లో సోనియా రిలీఫ్ ఫండ్‌కు వెళుతుంది' అని మనాలిలో ఆదివారం జరిగిన బీజేపీ కార్యక్రమంలో పేర్కొన్నారు.

# అయోధ్యలో మసీదు నిర్మాణం ఎంతవరకూ వచ్చింది?




అయోధ్య: యూపీలోని అయోధ్యలో నూతనంగా నిర్మిస్తున్న మసీదుకు సంబంధించిన పనులు ఎంతవరకూ వచ్చాయనే ఆసక్తి అందరిలో నెలకొంది. మీడియాకు అందిన వివరాల ప్రకారం ఆర్థిక కారణాలతో మసీదు పనులు నిలిచిపోయాయి. మసీదును నిర్మిస్తున్న ట్రస్ట్ ఐఐసీఎఫ్‌కు సంబంధించిన నాలుగు కమిటీలు రద్దు అయిన దరిమిలా మసీదు నిర్మాణ పనులు ఆగిపోయాయని తెలుస్తోంది. 2019, నవంబర్ 9న సుప్రీంకోర్టు తన చారిత్రాత్మక తీర్పులో అయోధ్యలో రామ మందిరాన్ని నిర్మించడానికి ఆమోదం తెలిపింది. దీనితో పాటు మసీదు నిర్మాణానికి ముస్లింలకు ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని కోర్టు పేర్కొంది. కోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం మసీదు కోసం మరో ప్రాంతంలో స్థలాన్ని కేటాయించింది. అయితే మసీదు నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయింది. అలాగే మసీదు నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన ట్రస్ట్ ఇండో ఇస్లామిక్ కల్చరల్ ఫౌండేషన్ (ఐఐసీఎఫ్)తన నాలుగు కమిటీలను రద్దు చేసింది. ఐఐసీఎఫ్ తెలిపిన వివరాల ప్రకారం ఆర్థిక ఇబ్బందుల కారణంగా మసీదు నిర్మాణ పనులు ఆగిపోయాయి. మసీదు కోసం కేంద్ర ప్రభుత్వం ఐదు ఎకరాల భూమిని సున్నీ వక్ఫ్ బోర్డుకు ఇచ్చింది. ఈ బోర్డు ఈ భూమిని పరిరక్షించేందుకు ఐఐసీఎఫ్‌ని ఏర్పాటు చేసింది. ఐఐసీఎఫ్ కార్యదర్శి అథర్ హుస్సేన్ పేర్కొన్న వివరాల ప్రకారం ఈ కమిటీలు మసీదు పేరుతో విరాళాలు సేకరించేందుకు పలు నకిలీ ఖాతాలు తెరిచాయి. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశామని అథర్ హుస్సేన్ తెలిపారు. మసీదు కోసం కేటాయించిన ఐదు ఎకరాల స్థలంలో సూపర్ స్పెషలిస్ట్ హాస్పిటల్, కమ్యూనిటీ మసీదు, లైబ్రరీ నిర్మించాలని ఐఐసీఎఫ్ ప్రతిపాదించింది. అయితే ట్రస్టుకు డబ్బు కొరత ఏర్పడింది. గత నాలుగేళ్లలో ఐఐసీఎఫ్ విరాళంగా కోటి రూపాయలు అందుకుంది. అయితే నిర్మాణ పనులు చేపట్టేందుకు ట్రస్టుకు రూ.3 నుంచి 4 కోట్లు అవసరమవుతాయని తెలుస్తోంది. కాగా మసీదు నిర్మాణ పనులను చేపట్టేందుకు వివిధ సంస్థలతో సమావేశాలు నిర్వహిస్తున్నామని, నిధులు సేకరణ జరిగాక మసీదు నిర్మాణ పనులు ప్రారంభమవుయని ఐఐసీఎఫ్ తెలిపింది.

# మళ్లీ మా ప్రభుత్వం అధికారంలోకి వస్తుందో రాదో కానీ..: నితిన్ గడ్కరీ



ముంబై: కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తోటి కేబినెట్ మంత్రి, రామ్‌దాస్ అథవాలేను ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నాలుగోసారి కేంద్రంలో తమ ప్రభుత్వం(బీజేపీ) వస్తుందో రాదో తెలియదు కానీ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఏ) చీఫ్ రామ్‌దాస్ అథవాలే మాత్రం కచ్చితంగా కేంద్రమంతి అవుతారనే హామీ ఇవ్వగలనని చమత్కరించారు. ఈ మేరకు నాగ్‌పూర్‌లోజరిగిన ఓ కార్యక్రమంలో గడ్కరీ ప్రసంగించారు. వివిధ ప్రభుత్వాలలో అథవాలే కేబినెట్ పదవులు చేపట్టిన నేపథ్యంలో కేంద్రమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ సమయంలో స్టేజ్‌పై అథవాలే కూడా ఉండటం గమనార్హం. అనంతరం అథవాలేతో సరదాగా నవ్వుతూ తాను జోక్ చేశానని చెప్పుకొచ్చారు.అథవాలే కూడా నవ్వులు చిందించారు. ప్రస్తుతం గడ్కరీ వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. కాగా, రామ్‌దాస్ అథవాలే వరుసగా మూడుసార్లు కేంద్ర మంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే. బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే తన పరంపరను కొనసాగిస్తానని ఈ సందర్భంగా విశ్వాసం వ్యక్తం చేశారు. ఇక మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమిలో ఆర్‌పీఐ కూడా భాగం. 288 అసెంబ్లీ స్థానాలు ఉన్న మహారాష్ట్రలో త్వరలో్యః %యూ%ఎన్నికలు జరగనున్నాయి. అథవాలే పార్టీ కూడా ఈ ఎన్నికల్లో పోటీ పడనుంది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ ఆర్‌పీఐ(ఏ) కనీసం 10 నుంచి 12 స్థానాల్లో పోటీ చేయాలని భావిస్తున్నట్లు అథవాలే పేర్కొన్నారు.. నాగ్‌పూర్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉత్తర నాగ్‌పూర్, ఉమ్రేడ్ (నాగ్‌పూర్), యావత్‌మాల్‌లోని ఉమర్‌ఖేడ్, వాషిమ్‌తో సహా విదర్భలో మూడు నుంచి నాలుగు స్థానాలను అడుగుతామని చెప్పారు.కూటమిలో భాగమైన బీజేపీ, శివసేన, ఎన్సీపీలు తమ కోటా నుంచి తమ పార్టీకి నాలుగు సీట్లు ఇవ్వాలని అన్నారు.

# బీహార్‌లో డెంగ్యూ విజృంభణ.. ఒక్కరోజులో 90 కేసులు



పట్నా: బీహార్‌లో డెంగ్యూ విజృంభిస్తోంది. గత వారం రోజులుగా రాష్ట్రంలో డెంగ్యూ కేసులు అంతకంతకూ పెరుగుతున్నాయి. పట్నాలో వరుసగా మూడవ రోజు రికార్డు స్థాయిలో డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. పాట్నాలో ఒక్కరోజులో అత్యధికంగా 90 మంది డెంగ్యూ బారినపడ్డారు. పాట్నా జిల్లాలో మొత్తం డెంగ్యూ బాధితుల సంఖ్య 1,147కి చేరింది. కంకర్‌బాగ్ ప్రాంతం డెంగ్యూ కేసులకు హాట్ స్పాట్‌గా మారింది. ఇక్కడ ప్రతీ ఇంటిలోనూ డెంగ్యూ బాధితులు కనిపిస్తున్నారు. తానాలోని కంకర్‌బాగ్, అజీమాబాద్ తర్వాత బంకీపూర్ ప్రాంతంలో డెంగ్యూ కేసులు వేగంగా విస్తరిస్తున్నాయి. 28 మంది కంకర్‌బాగ్‌లో డెంగ్యూతో బాధపడుతున్నారు. బంకీపూర్‌లో 23 మంది, పాటలీపుత్రలో 13 మంది, అజీమాబాద్‌లో ఏడుగురు డెంగ్యూ బారినపడ్డారు. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పలు చోట్ల నీరు నిలిచిపోతోంది. దీంతో దోమలు విజృంభిస్తున్నాయి. బీహార్‌లో మొత్తం 2,419 మంది డెంగ్యూ బారినపడినట్లు వైద్యాధికారులు గుర్తించారు. డెంగ్యూతో ఇప్పటివరకు బీహార్‌లో ఎనిమిది మంది మృతిచెందారు. డెంగ్యూ ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీఎంసీహెచ్‌లోని మెడిసిన్ విభాగం సీనియర్ వైద్యుడు డాక్టర్ రాజన్ కుమార్, ఎన్ఎంసీహెచ్ మెడిసిన్ విభాగం అధిపతి డాక్టర్ అజయ్ కుమార్ సిన్హా విజ్ఞప్తి చేశారు. డెంగ్యూ సోకకుండా ఉండాలంటే దోమలను నివారించాలన్నారు.

# 'సోషల్' స్ట్రాటజీని నమ్ముకున్న కాంగ్రెస్.. రేవంత్ ఏం ఆదేశాలిచ్చారు?

ప్రస్తుతం ట్రెండ్ అంతా సోషల్ మీడియాదే. సోషల్ మీడియా ప్రజలను ఏ స్థాయిలో ప్రభావితం చేస్తున్నదో అందరికీ తెలిసిందే. %శ% కానీ.. ఇన్ స్టా కానీ.. ఫేస్ బుక్ కానీ.. ఇలా ఏ ప్లాట్ ఫాం తీసుకున్నా ప్రతీదాంట్లోనూ ప్రజలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతున్నారు. అయితే.. సోషల్ మీడియా వాడకంలోనూ పలు పార్టీలు ముందు వరుసలో ఉన్నాయి. నిత్యం తమ పార్టీ గురించి వివరిస్తూనే.. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపేందుకు వాడుతున్నారు. ఏ చిన్న అంశాన్ని అయినా సోషల్ మీడియా వేదికగా ఎత్తిచూపుతున్నారు. పార్టీల మధ్య నిత్యం సోషల్ మీడియాలో విమర్శలు, ప్రతివిమర్శలు చూస్తూనే ఉంటాం. లేదంటే స్కామ్‌లు, అవినీతి అక్రమాలను సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేస్తుంటారు. ఒకవేళ ప్రభుత్వాలు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటే.. ప్రభుత్వం ప్రజల కోసం చేస్తున్న సేవలను, అమలు చేస్తున్న పథకాలను, తీసుకుంటున్న కొత్త కొత్త నిర్ణయాలను ఎప్పటికప్పుడు అందులో పోస్ట్ చేస్తుంటారు. రోజూ పార్టీల మధ్య, అధికార, ప్రతిపక్ష నేతల మధ్య ఏదో ఒక రచ్చ సైతం సోషల్ మీడియాను రెగ్యులర్‌గా ఫాలో అయ్యే వారికి కనిపిస్తూనే ఉంటుంది. ఒకనొక సందర్భాల్లో సోషల్ మీడియా పార్టీల గెలుపు, ఓటములపైనా ప్రభావితం చూపిస్తున్న దాఖలాలూ ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రానికి వచ్చేసరికి అన్ని పార్టీలకు సోషల్ మీడియా అకౌంట్లు ఉన్నాయి. నిత్యం ఆయా పార్టీలు, ఆయా పార్టీల నేతల అప్‌డేట్స్ అందులో పడుతూనే ఉంటాయి. అయితే.. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాను వాడడంలో అన్ని పార్టీల కంటే ముందుంది. మిలియన్ల కొద్దీ ఫాలోవర్స్ ఉన్న ఎక్స్ అకౌంటులో ఆ పార్టీ చాలావరకు యాక్టివ్ రోల్ పోషిస్తోంది. ముందు నుంచీ ఆ పార్టీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంది. ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని ఆ పార్టీ అధినేత కేసీఆర్ సైతం అటు నేతలకు, ఇటు కార్యకర్తలకు చాలా సందర్భాల్లోనూ సూచించారు. ఈ క్రమంలో ఇటీవల రాష్ట్రంలో ఆ పార్టీ అధికారం కోల్పోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. రేవంత్ రెడ్డి బాధ్యత చేపట్టి కూడా పది నెలలు గడిచింది. అయితే.. రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి బీఆర్ఎస్ పార్టీ ఆయనపై అటాక్ చేస్తూనే ఉంది. నిత్యం సోషల్ మీడియా వేదికగా ఎప్పటికప్పుడు ప్రభుత్వంలోని లోపాలను ఎత్తిచూపుతున్నారు. నిత్యం పదుల సంఖ్యలో పోస్టు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పై విరుచుకుపడుతోంది. కేటీఆర్ నిత్యం రేవంత్ పై, కాంగ్రెస్ పార్టీపై, ప్రభుత్వంపై ట్విట్టర్ వేదికగా ఫైర్ అవుతూనే ఉన్నారు. ఆయనతోపాటే హరీశ్ రావు, ఇంకా చాలా మంది నేతలు తమతమ అభిప్రాయాలను, విమర్శలను పంచుకుంటున్నారు. అయితే.. సోషల్ మీడియాలో బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారానికి తాము సరైన కౌంటర్ ఇవ్వలేకపోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంచనాకు వచ్చారు. ఆ పార్టీ ప్రభుత్వం వైఫల్యాలంటూ పెద్ద మొత్తంలో అబద్ధాలు ప్రచారాలు చేస్తుంటే.. పార్టీ నుంచి కానీ, ప్రభుత్వం తరఫున కానీ అంత స్థాయిలో కౌంటర్



ఇవ్వలేకపోతున్నామని నేతలతో అన్నారట. బీఆర్ఎస్ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని నిర్ణయం తీసుకున్నారని టాక్. ఎంతసేపూ ప్రెస్‌మీట్లు పెట్టి కౌంటర్లు ఇస్తున్నప్పటికీ.. వాటికి మీడియాలో ప్రచారం లభిస్తున్నప్పటికీ అంతగా మైలేజ్ రావడం లేదని రేవంత్ మనసులో నాటుకుపోయినట్లు తెఅధికారిక '%శ%' అకౌంట్లను మరింత యాక్టివ్ చేయాలని ఆదేశాలిచ్చారని సమాచారం. బీఆర్ఎస్ నేతలిసింది. అందుకే.. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాతోపాటు ప్రభుత్వంలోని ఆయా విభాగాలకు సంబంధించిన లు చేస్తున్న ఆరోపణలపై అప్పటికప్పుడు ఆయా విభాగం నుంచే కౌంటర్ వెళ్లాలని సూచించారట. సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రజల్లోకి పాజిటివిటిని తీసుకెళ్లాలని ఆయన ఉద్దేశమని తెలుస్తోంది.

# అద్దదీ పవన్ 'పవర్' అంటే..!



కూటమిలో మిత్రపక్షంగా ఉన్నప్పటికి అధికార పక్షమనే మర్రిచెట్టు నీడలో విశ్రాంతి తీసుకోవటమే తప్పించి.. తమ సత్తా చాటుకునే రాజకీయ మిత్రపక్షాలు తక్కువగా కనిపిస్తాయి. అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు జనసేన అధినేత పవన్ కల్యాణ్. ఏపీ రాజకీయ ముఖచిత్రాన్నే తీసుకుంటే.. ఎన్డీయే కూటమి సర్కారులో పవన్ కున్న సీట్లు 21 మాత్రమే. టీడీపీకి ఉన్న సీట్లు 135. బీజేపీకి 8 మంది ఎమ్మెల్యేలుఉన్నారు. తెలుగుదేశానికి ఉన్న 135 సీట్ల బలంలో కేవలం 17 శాతం సీట్లు మాత్రమే జనసేనకు ఉన్నాయి. ఒక ప్రభుత్వంలో ఈ స్థాయిలో బలం ఉన్న పార్టీకి ఉండే ప్రాధాన్యత నామ మాత్రంగా ఉంటుంది. కానీ.. పవన్ ప్రత్యేకత వేరు. దీనికి చంద్రబాబు నాయుడ్ని కూడా అభినందించాల్సిందే. తన పరిమితుల గురించి ఆయన తెలుసుకోవటంతో పాటు.. తనకు భారీ ఎదురుదెబ్బ తగిలిన వేళలో మిత్రుడి హోదాలో తనకు అండగా నిలిచిన పవన్ విషయంలో ఆయన ప్రత్యేకమైన అభిమానాన్ని ప్రదర్శించటం కనిపిస్తుంది. అదే టైంలో పవన్ ప్రస్తావన ఇక్కడ తీసుకురావాల్సిందే. సాధారణంగా ఏ రాజకీయ అధినేత అయినా సరే..తాము అధికారపక్షంలో భాగస్వామ్యంగా ఉంటే.. వారి డిమాండ్లు.. వారి కోరికలు ఏ స్థాయిలో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ విషయంలో పవన్ మాత్రం భిన్నమైన ధోరణిని ప్రదర్శిస్తున్నారు. తన వైపు నుంచి ఎలాంటి అబ్లిగేషన్లు రాకుండా చూసుకుంటున్నారు. తలనొప్పుల్ని తీసుకురాకుండా జాగ్రత్తలు తీసుకోవటంతో పాటు.. తన పరిధిని మీరకుండా వ్యవహరిస్తున్న వైనం చంద్రబాబుకు సైతం ఆశ్చర్యాన్నికలిగించేదే. ఎందుకుంటే... ఆయన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎంతోమంది మిత్రుల్ని చూశారు. ఎంతోమంది రాజకీయ పార్టీ అధినేతలతో కలిసి పని చేశారు. మిగిలిన వారి తీరుకు పవన్ భిన్నంగా ఉండటం.. తన వ్యక్తిగత ప్రయోజనాలు.. పార్టీ ప్రయోజనాల పేరుతో ఇబ్బంది పెట్టే ధోరణికి దూరంగా ఉండటం పవన్ ప్రత్యేకతగా చెప్పాలి. అదే సమయంలో.. సమయం వచ్చినప్పుడు తన స్థాయిని విస్తరించుకుంటూ పోయే తీరును పవన్ ప్రదర్శించటం కనిపిస్తుంది. తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ విషయంలో సీరియస్ గా ఉన్న పవన్ కల్యాణ్.. టీటీడీ ఈవో శ్యామలరావును పిలిపించుకోవటం.. లడ్డూ ఎపిసోడ్ గురించి వివరాల్ని ఆరా తీయటం చూసినప్పుడు.. అవసరం రావాలే కానీ తన పవర్ ను చూపించే విషయంలో పవన్ అస్సలు తగ్గరన్న విషయాన్ని తన చేతలతో చేసి చూపిస్తున్నారన్న మాట వినిపిస్తోంది. సాధారణంగా ఇంతటి సంచలన విషయాలపై ముఖ్యమంత్రి రివ్యూ చేస్తారు. సీఎం సమీక్షించిన తర్వాత డిప్యూటీ సీఎం పెద్దగా చేసేదేమీ లేదు. కానీ.. తాజా ఎపిసోడ్ లో పవన్ మాత్రం భిన్నంగా వ్యవహరించారు. లడ్డూ కల్తీ విషయంలో తానెంత సీరియస్ గా ఉన్నానన్న విషయాన్ని చెప్పటమే కాదు.. భక్తుల మనోభావాల విషయంలో రాజీ అన్నది లేదన్న విషయాన్ని స్పష్టం చేయటం చూస్తే.. అవసరమైన వేళ పవర్ చూపించే విషయంలో బాబును దాటేస్తానన్న సంకేతాల్ని ఇచ్చారని చెప్పాలి.

# భారత్‌కు గుడ్ న్యూస్.. ఆ సంపదను తిరిగిచ్చేస్తున్న అమెరికా..

న్యూఢిల్లీ: 4 వేల పురాతన వస్తువులను అమెరికా .. భారత్ కు ఇచ్చేయడానికి సిద్ధమైంది. భారత్ నుంచి అక్రమంగా తరలించిన అత్యంత విలువైన పురాతన వస్తువులను తిరిగిచ్చేందుకు అమెరికా నిర్ణయం తీసుకుంది. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ (%ూవీ వీశీఐఱ%) అమెరికా పర్యటన (%ూఎవతీఱఝ ఎశీబతీ%) సందర్భంగా ఆ దేశం ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో 2వేలు బీసీఈ (%దీజజు%) - 19వేల సీఈ (??) - వరకు అంటే 4వేళ ఏళ్ల పరిధిలోని యాంటిక్విటీస్ ఉన్నాయని భారత్ అధికారులు తెలిపారు. ఇండియాకు రానున్న తూర్పు భారతంలోని టెర్రకోట బొమ్మలు, కళాకృతులుబీ ఇతర ప్రాంతాల్లోని రాతి, లోహ, కలప, ఐవరీ శిల్పాలు.. త్వరలోనే వీటిని భారత్‌కు తరలించనున్నట్లు విదేశాంగ శాఖ అధికారులు ప్రకటించారు. కాగా "క్వాడ్ కూటమి ఏ దేశానికీ వ్యతిరేకం కాదు. అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవిస్తాం. భద్రత, అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, వాతావరణ మార్పులు, సామర్థ్య నిర్మాణమే మా లక్ష్యం. సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవడమే క్వాడ్ అభిమతం. మేం(క్వాడ్ కూటమి) నిలబడతాం.. బలపడతాం" అని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ స్వస్థలమైన విల్మింగ్టన్‌లో ఆదివారం జరిగిన క్వాడ్ దేశాధినేతల శిఖరాగ్ర సదస్సులో ఆయన మాట్లాడారు. నాలుగేళ్లక్రితం ఇండో-పసిఫిక్ రీజియన్‌లో స్వేచ్ఛాయుత వాణిజ్యం, భద్రత వంటి అంశాలతో అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, భారత్ కలిసి క్వాడ్ కూటమిగా ఏర్పడ్డ విషయం తెలిసిందే..! ఈ కూటమి ఏర్పడి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన సదస్సులో మోదీ, బైడెన్‌తోపాటు.. ఆస్ట్రేలియా ప్రధాని అల్బనెస్, జపాన్ ప్రధాని కిషిదా పాల్గొన్నారు. క్వాడ్‌కు వ్యతిరేకంగా చైనా వ్యాఖ్యలు చేస్తున్న నేపథ్యంలో.. మోదీ ఆ దేశం పేరును ప్రస్తావించకుండా తాము అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవిస్తామని, ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. తమ సందేశం ఒక్కటేనని, బలంగా నిలబడి, సభ్యదేశాల సహకారానికి కృషిచేస్తామని పేర్కొన్నారు. "ప్రపంచంలో ఉద్రిక్తతలు, సంఘర్షణలు చోటుచేసుకుంటున్న సమయంలో క్వాడ్ కూటమి ఏర్పాటైంది. మానవాళి శ్రేయస్సుకు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు కంకణబద్ధమైంది. క్వాడ్ సదస్సులో ఫలవంతమైన చర్చలు జరిగాయి. ప్రపంచానికి మేలు జరిగేలా ఇంకా సమర్థంగా పనిచేయాలని నిర్ణయించాం" అని ఆయన వ్యాఖ్యానించారు. ఇండో-పసిఫిక్ రీజియన్‌లో స్వేచ్ఛాయుత వాణిజ్యానికి సహకరించేందుకు భారత్ కట్టుబడి ఉందన్నారు. అంతకు ముందు ఆయన 'క్వాడ్ క్యాన్సర్ మూన్‌షాట్ ఈవెంట్'లో మాట్లాడుతూ.. ఇండో-పసిఫిక్ రీజియన్



దేశాల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలు, గుర్తింపు, చికిత్సకు భారత్ తరఫున రూ.62.61 కోట్ల(7.5 మిలియన్ డాలర్ల)ను అందజేస్తామని ప్రకటిస్తూ.. తమ లక్ష్యం 'ఒక భూగోళం.. ఒక ఆరోగ్యం' అంటూ నినదించారు. ఈ రీజియన్‌లోని దేశాలకు 4 కోట్ల డోసుల క్యాన్సర్ టీకాలను అందజేస్తామన్నారు.

**వచ్చే ఏడాది భారత్‌లో..**

క్వాడ్ దేశాధినేతల తదుపరి సదస్సు వచ్చే ఏడాది భారత్‌లో జరగనుంది. నాలుగేళ్ల క్రితం ఈ సంస్థ ఆవిర్భవించగా.. అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, భారత్‌లలో సదస్సులు నిర్వహించాలని నిర్ణయించారు. నిజానికి ఈ సంవత్సరం భారత్ వంతు కాగా.. తన పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో తన స్వస్థలంలో సమ్మిట్‌కు అనుమతించాలని అమెరికా అధ్యక్షుడు బైడెన్ విజ్ఞప్తి చేశారు. దాంతో.. వచ్చే ఏడాది సదస్సును భారత్‌లో ఏర్పాటు చేయాలని తీర్మానించారు.

మోదీపై బైడెన్ పొగడ్తల వర్షం

విల్మింగ్టన్‌లో శనివారం బైడెన్-మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపిన విషయం తెలిసిందే..! ఈ చర్చల్లో భాగంగా మోదీపై బైడెన్ పొగడ్తల వర్షం కురిపించినట్లు విదేశాంగ శాఖ అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఉక్రెయిన్‌లో మోదీ పర్యటన.. శాంతికోసం ఆయన చేస్తున్న కృషిని అభినందించినట్లు వివరించారు. కొవిడ్ సమయంలో 'టీకా మైత్రి' మొదలు.. ఇటీవలి జీ20 సమ్మిట్ వరకు ప్రపంచ క్షేమం కోసం భారత్ చేస్తున్న కృషిని కొనియాడినట్లు పేర్కొన్నారు. ఇరువురు నేతల భేటీలో.. సెమీకండక్టర్లు మొదలు.. అంతరిక్షం దాకా పలు అంశాలపై చర్చలు జరిగినట్లు తెలిపారు. భారత్-అమెరికా మధ్య కీలకమైన రక్షణ, క్లీన్ ఎనర్జీ, గ్లోబల్ హెల్త్‌పై ఒప్పందాలు కుదిరినట్లు వెల్లడించారు. ఐక్య రాజ్య సమితి(ఐరాస)లో భారత్ శాశ్వత సభ్యత్వానికి కృషిచేస్తానని బైడెన్ పేర్కొన్నట్లు వివరించారు.